కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!

తెలుగు-వెలుగు

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :03, సంచిక :24 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం మే 07, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## రేవంత్ రెడ్డిని కలిసిన స్విట్జర్లాండ్ రాయబారి

**హైదరాబాద్,6(తెలుగు వెలుగు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి మాయా తిస్సాఫీ మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.

### ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌పై

# సీఎం సమీక్ష !



**హైదరాబాద్,మే6(తెలుగు వెలుగు):**తెలంగాణలో రాబోయే 50 సంవత్సరాల అవసరాలను తీర్చడానికితగినట్లుగా రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ఇతర రోడ్లు, జంక్షన్లు వాటి మధ్య కనెక్టివిటీని నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను సమీక్షించిన ముఖ్యమంత్రి, పలు మార్పులను సూచించారు.రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర అంశాలపై రోడ్లు, భవనాలు శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు సంబంధించి అటవీ ప్రాంతం,

వివరాలు 2లో

## పహల్గామ్ దాడి..

# మోడీకి ముందే తెలుసు

- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు
- ఖర్గే వ్యాఖ్యలపై మండపడ్డ బిజెపి నేతలు



**న్యూఢిల్లీ,మే6(తెలుగు వెలుగు):** పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం ఉగ్రదాడి ఘటనకు మూడు రోజులకు ముందే ఇంటెలిజెన్స్ సమాచారం అందడటంతో ప్రధాన మంత్రి మోదీ జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని అన్నారు. జార్ఖండ్‌లోని రాంచీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఇంటెలిజెన్స్ వైఫల్యం

వివరాలు 2లో

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# ముక్కు సూటి మనిషి

- అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది
- గత ప్రభుత్వం నిర్వాకంపైనే సిఎం మాట్లాడారు
- ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?
- కాళేశ్వరం కోసం లక్షకోట్లు ఎందుకు పెట్టారో తెలియదా
- కెటిఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు



**హైదరాబాద్,మే6(తెలుగు వెలుగు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు, అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చీట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించి నట్టు- మాట్లాడారు .. దానికి హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు

వివరాలు 2లో



### హోంశాఖ ఆదేశాలతో

# నేడు మాక్ డ్రిల్

**హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో నిర్వహణ**

**హైదరాబాద్,మే6(తెలుగు వెలుగు):**భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రికత్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్‌ను రక్షణ శాఖ బృందాలు నిర్వహించనున్నాయి. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్, గోల్కొండ, కంచన్ బాగ్, మల్లాపూర్‌లోని ఎన్ఎఫ్‌సీలలో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఈ మేరకు రక్షణ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం వెల్లడించారు. పహల్గామ్ దాడి అనంతరం

వివరాలు 2లో

### కాంగ్రెస్ ఖేల్ ఖతం..

# దుకాణం బంద్

- ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్
- ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి



**రాజన్నసిరిసిల్ల,మే6(తెలుగు వెలుగు):** ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసి ఒదని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్,

వివరాలు 2లో



## సీఎం రేవంత్‌కు సరస్వతీ పుష్కరాల ఆహ్వానం

**హైదరాబాద్,మే6(తెలుగు వెలుగు):** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ నెల 15 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల ఆహ్వానం అందింది. పుష్కరాల్లో పాల్గొనాల్సిం దిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డికి దేవాదాయ శాఖ మం త్రి కొండా సురేఖ ఆహ్వానం అందిం చారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులతో కలిసి జూబ్లీ హిల్స్ నివాసంలో మంగళవారం రాత్రి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎ మ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కి మంత్రి ఆహ్వానం అందించారు. ఈనెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజుల పా టు జరిగే భూపాలపల్లి జిల్లా కాళే శ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా చేస్తున్న ఏర్పాట్ల గురించి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అడి గి తెలుసుకున్నారు.

### రేవంత్ రెడ్డివి దివాళాకోరు

# రాజకీయం

- సిఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



**హైదరాబాద్,మే6(తెలుగు వెలుగు):** తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు- చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా

వివరాలు 2లో

### బిఆర్ఎస్ అభివృద్ధి

# గాలి బుడగ

- అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి చేశారు
- నాటి ఆర్టీసీ సమ్మెతో ఎంతమంది చనిపోయారు
- కెసిఆర్ నిర్వాకం వల్ల నెలకు 6వేల కోట్లు వడ్డీ కడుతున్నాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా తిప్పికొట్టిన సీతక్క, చామల



**హైదరాబాద్,6(తెలుగు వెలుగు):**గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మంత్రి సీతక్క విమర్శించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వీరు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలతో కేటీ ఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా

వివరాలు 2లో

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌పై సీఎం సమీక్ష !

(మొదటి పేజీ తరువాయి)

జల వనరులు, మండల కేంద్రాలు, గ్రామాల విషయంలో ముందుగానే లైడర్ సర్వే చేపట్టాలని సీఎం ఆదేశించారు. అలైన్‌మెంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి పొరపా ట్లకు తావివ్వరాదని స్పష్టం చేశారు. శాటిలైట్ టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కులఏర్పాటుకు అనుగుణంగా రేడియల్ రోడ్లకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు అనుసంధానం చేసే రేడియల్ రోడ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. హైదరాబాద్ నుంచి వెళ్లే జాతీయ, రాష్ట్ర రహదారులు ఆర్ఆర్ఆర్ వెలుపలికి వెళ్లే ప్రాంతంలో తగు రీతిలో ట్రంపెట్స్ నిర్మించాలని, ఎటువంటి గందరగోళానికి తావులేకుండా, ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా దాటేలా చూడాలని సీఎం అధికా రులకు తెలిపారు. హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్, నూతన అలైన్‌మెంట్‌కు సంబంధించి ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఓఆర్ఆర్ నుంచి మంచిర్యాల వరకు నూతన రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆ మార్గంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించాలన్నారు. రహదా రులకు సంబంధించి జాతీయ రహదారుల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

## హోంశాఖ ఆదేశాలతో నేడు మాక్ డ్రిల్

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలను భారత్ తీసుకుంది. సింధు జాలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. దీంతో పాక్‌కు చుక్క నీరు వెళ్లడం లేదు. అలాగే భారత్ గగనతరంలో పాక్ విమానాలను నిషేధించింది. ఇక పాకిస్థాన్‌ను అష్టదిగ్బంధం చేసేందుకు భారత్ ఎన్ని ప్రయత్నాలు చేయాలో.. అన్నింటిని చేస్తోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్‌ను ఏకాకిని చేసేందుకు భారత్ తన ప్రయత్నాలను తీవ్రతరం చేసింది. మరోవైపు ప్రధాని మోదీ.. త్రివిధ దళాల అధిపతులతో వరుసగా సమావేశమయ్యారు. సోమవారం రక్షణ శాఖ కార్యదర్శితో సైతం ప్రధాని మోదీ సమావేశమైయ్యారు. ప్రధాని మోదీ ఇలా వరుస భేటీలతో.. పాకిస్థాన్‌పై భారత్ కీలక నిర్ణయం తీసుకుంటుందనే చర్చ జరుగుతోంది. అదీకాక.. దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్రం ఇప్పటికే అన్ని రాష్ట్రాలను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణలోని హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం 4.00 గంటలకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఇంకోవైపు ఢిల్లీ, ముంబయి, చెన్నై తదితర నగరాలతోపాటు– 259 ప్రదేశాల్లో మెగా సెక్యూరిటీ– డ్రిల్ నిర్వహించనున్నారు.

## సిఎం వ్యాఖ్యల్లో నిజాయితీ ఉంది

**- బిఆర్ఎస్ లాగా బుకాచిచడం రాదు**

**- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎదురుదాడి**

**హైదరాబాద్,మే6(తెలుగు వెలుగు):** తెలంగాణ ఆర్థిక పరిస్థితిని నిజాయితీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. ఈటల హాఫ్ బిజెపి.. హాఫ్ బిఆర్ఎస్ అని దయాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ చేసిన అప్పులకు నెలకు రూ.7 వేల కోట్లు– కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. తెలంగాణను దోచుకున్న దొంగలు బిఆర్ఎస్ నాయకులని, ఉద్యమం చేస్తున్నట్లు నటించి పార్టీ నిర్మించుకున్నారని అన్నారు. కెసిఆర్ గుణం ఇంకా మారలేదని విమర్శించారు. కెటిఆర్ కాలు విరిగినా ఆయనే ప్రెస్ మీట్ పెట్టాలా? అని అద్దంకి ప్రశ్నించారు. కెటిఆర్ ను పైకి తేవడానికి పద్ధతి ప్రకారం కెసిఆర్ ప్లాన్ చేస్తున్నారని, బిఆర్ఎస్ రజతోత్సవ సభలో హరీష్ రావు ఫొటో కూడా లేదని ఎద్దేవా చేశారు. హరీష్ రావును కరివేపాకులా పక్కన పెట్టారని అద్దంకి పేర్కొన్నారు.

## సియుఇటి- యుజి పరీక్షలు వాయిదాకు మొగ్గు

**న్యూఢిల్లీ,మే6(తెలుగు వెలుగు):** సియుఇటి – యుజి పరీక్షలను వాయిదా వేయాలని నేషనల్ –టె–స్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) భావిస్తున్నట్లు– సంబంధిత వర్గాలు మంగళవారం ప్రకటించాయి. షెడ్యూల్ ప్ర కారం ఈ పరీక్షలు మే 8 నుండి జూన్ 1 వరకు, భారత్ సహా వివిధ దేశాలలో పలు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే అధికారిక ప్రకటన వెలువడాల్సి వుంది. సమన్వయ సమస్యల కారణంగా వాయిదా వేసినట్లు– సమాచారం. అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి వుందని ఆ వర్గాలు తెలిపాయి. యూనివర్శిటీ–ల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశం కోసం ఈ పరీక్షలను నిర్వహిస్తుంది. నీట్ తర్వాత, దేశంలోనే ఇది రెండవ అతిపెద్ద ప్రవేశపరీక్ష. భారతదేశంలోని కేంద్ర, రాష్ట్ర, డీమ్డ్ మరియు ప్రైవేట్ యూనివర్శిటీ–ల్లో ప్రవేశం కోసం ప్రతి ఏడాది సుమారు 13 లక్షలకు పైగా విద్యార్థులు సియుఇటి పరీక్షల కోసం నమోదు చేసుకుంటారు.

## పహల్గామ్ దాడి.. మోడీకి ముందే తెలుసు

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. ప్రభుత్వం కూడా దీనిని అంగీకరించింది. ఇంటెలిజెన్స్ పటిష్టం చేసుకుంటామని వాళ్లే చెప్పారు. అయితే దాడికి మూడు రోజుల ముందే ప్రధానికి నిఘా సమాచారం అందినట్టు నాకు తెలిసింది. దాంతోనే ఆయన జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వార్తా పత్రికల్లో కూడా చూశాను. దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలని అన్నారు. ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రాంచీ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మాటలు మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని భాజపా అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా మీడియాతో అన్నారు. ఉగ్రవాదంపై పోరు నిర్ణయాత్మక దశకు చేరుకున్న సమయంలో ప్రధాని మోదీ, కేందప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని మరో నేత ప్రశ్నించారు. పాకిస్థాన్‌పై దాడి విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మేం మద్దతు ఇస్తామని చెప్తూనే.. మరోవైపు దేశాన్ని బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నారు. పహల్గాం ఘటన విషయంలో ప్రధానిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని భాజపా సీనియర్ నేత రవిశంకర్ మండిపడ్డారు. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిపై విమర్శలు చేయడంపై కాంగ్రెస్ తీరును బిజెపి ఎండగట్టింది

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటి మనిషి

(మొదటి పేజీ తరువాయి)

తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు– వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు. ఇది, ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను, ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందాల పోటీల గురించి మాట్లాడుతూ ఇవి అందానికి సంబంధించినవి కాదన్నారు. వ్యక్తిత్వానికి సంబంధించినవని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరుతెచ్చే అందాల పోటీలను గౌరవంగా భావించడం, రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతను ప్రదర్శించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కవిత మాట్లాడిన అంశాలపై కూడా మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, ఆమె బీఆర్ఎస్ స్ట్రాటజీ ప్రకారమే మాట్లాడుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలెప్పుడూ మాకు ప్రత్యర్థులేనని, కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. దీంతోపాటు– స్మితా సబర్వాల్ పై మాకు ఎలాంటి కక్ష్య లేదన్నారు. మాకు అయినా, అధికారులకు అయినా కొన్ని నిబంధనలు ఉంటాయన్నారు. అందాల పోటీల ఖర్చుకు, ఉద్యోగస్థుల సమస్యకు ఏంటి సంబంధమని ప్రశ్నించారు. తెలంగాణ గురించి అనేక మందికి తెలియజేయాలనేదే సీఎం ఉద్దేశమని, ఈ క్రమంలో అందా పోటీల గురించి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించింది కేసీఆర్ అని.. దాని నుంచి బయట పడేసే పని మేము చేస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. సెక్రటేరియట్ హోం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చి కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. అప్పులు.. చెప్పకపోతే ప్రజలకు తెలియాలి కదా. మేము యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మావోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. మావోయిస్టులతో మా కుటుంబానికి అన్యాయం జరిగింది. కానీ ఇంకో కుటుంబానికి అన్యాయం జరగొద్దనేది మా ఆలోచన. శాంతి చర్చలు కోరడం తప్పు కాదు. మా ప్రభుత్వమే గతంలో మావోయిస్టుల తో చర్చ చేసిందని గుర్తు చేశారు.

## రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేటీ–ఆర్ ప్రకారం, ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, ముఖ్యంగా కపక్షలు కీలకంగా కదం తొక్కాయి. వారి పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఉద్యమ నేతలకు గౌరవంగా ఉన్నత జీతాలు కల్పించామన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యమంలో భాగం కాలేదని, ఉద్యమ ద్రోహిగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు మొత్తం 4.15 లక్షల కోట్లకే పరిమితమని, ప్రభుత్వం నుండి విరమించిన సమయంలో ఆదాయం నెలకు 18 వేల కోట్లు– ఉందని వివరించారు. ఇప్పుడూ అదే ఆదాయం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించలేకపోతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు శ్వేతపత్రాలు విడుదల చేస్తూ అప్పు లెక్కల్ని గందరగోళంగా మార్చుతున్నారని, ఒకసారి 6 లక్షల కోట్లు–, తర్వాత 8.29 లక్షల కోట్లు– అన్నారు అంటూ లెక్కల్లో అస్పష్టత ఉన్నదని చెప్పారు. రైతుబంధు, విద్యుత్ సరఫరా, నీటి కొరత వంటి అంశాల్లో కేసీఆర్ హయాంలో స్థిరత ఉందని, ఇప్పుడు అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొంది. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పుడు వారినే ప్రజల ముందుకు విలన్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని కేటీ–ఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టిన కేసీఆర్ పాలన తరువాత ఇప్పుడు విపరీత పరిస్థితులు నెలకొన్నాయని, ప్రజలు ఈ పరిస్థితిని గమనిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ ఖేల్ ఖతం..దుకాణం బంద్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకరటింకరగా నిర్మించిందని, కమిషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డకు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్లు– గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ అభివృద్ధి గాలి బుడగ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని హితవు పలికారు. ఉద్యో గుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని అంటూ మండిపడ్డారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నిం చారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరు కేటీఆర్ అని నిలదీశారు. ఎందరో ఉద్యమకారులను అవమా నపరిచి బయటకు పంపిన చరిత్ర గులాబీ పార్టీదని మండిపడ్డారు. అప్పులు, అమ్మకాలు తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారన్నారు. బీఆర్ఎస్ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కేటీఆర్‌కు మైండ్ దొబ్బిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం మాట్లాడారని.. కేటీఆర్‌కు మెడ, కాళ్ల నొప్పులు దెబ్బకే పోయాయంటూ ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. సమ్మె చేయొద్దు.. రాష్ట్రం బాగు చేసుకుందాం అని సీఎం చెప్పారని.. గతం లో 52 రోజులు సమ్మె చేస్తే.. కేసీఆర్ ఒక్క రోజు బయటికి రాలేదని గుర్తు చేశారు. సమ్మె చేస్తున్న వారిని నానా బూతులు ఆ నాడు తిట్టిండని తెలిపారు. రేవంత్ లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదన్నారు. ఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్యే చేశారన్నారు. ఉద్యోగ సంఘం నేతలను మాట్లాడకుండా చేశారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. వాస్తవ పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరని.. ప్రతీరోజు తప్పుడు ప్రచారమే చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో బిల్లులు రావడం లేదని.. అవన్నీ ఆ నాడు కేసీఆర్ పెట్టి పోయారన్నారు. మిగులు రాష్ట్రం ఇస్తే అప్పుల రాష్ట్రం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దోచుకున్నదే కాకుండా.. మళ్ళీ వచ్చే వాళ్లు పరిపాలన చేయకుండా చేశారన్నారు. ’తెలంగాణ ప్రజలకు లెక్కలు తెలీవని అనుకుంటు–న్నావా కేటీ–ఆర్... మీ హయాంలో ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా. లక్ష 50 వేల కోట్లు– అప్పు కట్టాము. మిస్ వరల్డ్‌కు ఖర్చు రూ.250 కోట్లు– కాదు.. రూ.27 కోట్లే. కేటీ–ఆర్.. దోపిడీలో భాగస్వామి. తప్పుడు లెక్కలు చెప్పడం భావ్యం కాదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకున్నా సీఎం 21 వేల కోట్ల రుణమాఫీ చేసిండు. రుణమాఫీ చేసినందుకు రాహుల్ క్షమాపణ చెప్పాలా. మేనిఫెస్టో గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ఆర్టీసీ సమ్మె 52 రోజులు జరిగితే ఎందుకు మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఇల్లు వద్ద పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్నారు. కేటీఆర్ చెప్పిన 2000 ఎకరాలు తీసుకురావాలి. ఆ 2000 ఎకరాలు బయటపెట్టాలి. పిట్ట కథలు చెబుతుండు. చెల్లెను బయటకు పంపాలి.. బావను పడుకోబెట్టాలి అని చూస్తుండు. సీఎం ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తుండు. కేసీఆర్ చేప్పిందే చెప్పి వన్ మ్యాన్ షో చేసిండు. దెబ్బ తాకి మెదడు దొబ్బిన కేటీఆర్ మాటలు నమ్మొద్దని ఎంపీ చామల కిరణ్ స్పష్టం చేశారు

## ప్రభుత్వంతో చర్చలు సఫలం.. తెలంగాణలో ఆర్టీసీ సమ్మె వాయిదా

**హైదరాబాద్,మే6(తెలుగు వెలుగు):**తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ నేతలు మంగళవారం చర్చలు జరిపారు. ఈ చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా వేసినట్లు జేఏసీ నాయకులు ప్రకటించారు. కాగా, ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. నవీన్ మిట్టల్, లోకేశ్ కుమార్, కృష్ణ భాస్కర్‌తో కూడిన ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వంతో చర్చల అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సింగరేణి మాదిరిగా రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరామని చెప్పారు. కారుణ్య నియామకాలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల బకాయిలపై సానుకూలంగా స్పందించారని.. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారని అన్నారు. ఆర్టీసీ విలీనంపై కూడా సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు.






## సంకాప్రసాద్‌ను పరామర్శించిన మెచ్చా

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్ ను బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. ఇటీవల మండలంలోని నారావారిగూడెం సమీపంలో సంకా ప్రసాద్ కారు ప్రమాదానికి గురయ్యారు. దీంతో ఆయన అశ్వారావుపేట సంక ప్రసాద్ నివాసానికి వచ్చి తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. వారి వెంట జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్‌రావు, మోహన్ రెడ్డి, తాడేపల్లి రవి, కాసాని చంద్ర మోహన్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ తదితరులు ఉన్నారు.

## ప్రజలకి అందుబాటులో ప్రభుత్వ హాస్పిటల్‌లో వైద్య సేవలు

● మండల వైద్యాధికారి ఎన్. సందీప్

**మహాముత్తారం : మే 6:** మహాముత్తారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని మండల వైద్య అధికారి ఎన్. సందీప్ తెలిపారు. పాముకాటుకు, తేలు కాటుకు, కుక్క కాటుకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. జ్వరం, జలుబు, దగ్గు, దమ్ము, టీబీ, షుగర్, లో బిపి, హై బీపీ, గ్యాస్ ట్రబుల్ అన్ని రకాల రోగులకు మందులు ఇవ్వబడునన్నారు. అదేవిధంగా అన్ని రకాల టెస్టులు అందు బాటులో ఉందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.




## బీజేపీ చేర్యాల మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షునిగా నియామకం ఐన కేటీఆర్..





**తెలుగు-వెలుగు చేర్యాల :ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా చేర్యాల అర్బన్ మండలం బీజేపీ (పట్టణ) అధ్యక్షునిగా రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బీజేపీ జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు సౌడ రమేష్ గారు కర్క తిరుపతి రెడ్డి గారిని నియమించిన సందర్భంగా బీజేపీ నాయకులు పుర్మ సంజీవరెడ్డి, అంకుగారి శశిధర్ రెడ్డి,దండ్యాల లక్ష్మారెడ్డి,ఉప్పల నాగరాజు గుప్త, బూరుగు సురేష్, వద్లకొండ సంజీవులు, శ్రీనివాస్,కుర్రారం బాలనర్సయ్య, పంగ సిద్ధిలింగం, కొట్టె చంద్రమౌళి, అంజయ్య, బిట్ల వెంకటేశం, వెలగల వినయ్, కలకుంట్ల మనీష్, పుర్మ రవీందర్ రెడ్డి తదితరులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధికి కృషి చేసి పట్టణంలో బీజేపీ పార్టీ ని ముందుకు నడిపించాలని తెలుపుతూ అభినందించారు. ఈ సందర్భంగా కర్క తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర, జిల్లా మరియు స్థానిక నాయకులు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి



**తెలుగు వెలుగు మే 6:** నగరంలోని ప్రిజమ్ పబ్లో ఓ దుండగుడు కాల్పులు జరుపుతుంటే కాలికి బుల్లెట్ గాయమైన భయపడకుండా ముందుకు వెళ్లి దుండగుడిని పట్టుకున్న మద్రి వెంకట్ రెడ్డి , శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని సింగపూర్ కు చెందిన మద్రి వెంకట్ రెడ్డి మాదాపూర్ సిసిఎస్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు, ఫిబ్రవరి ఒకటవ తేదీ న గచ్చిబౌలి లోని ప్రిజమ్ పబ్బులో మోస్ట్ వాంటెట్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ ఉన్నడని తెలుసుకొని పట్టుకోడానికి వెళ్లగా దుండగుడు కాల్పులు జరపడంతో హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డికి కాలికి గాయమైన ముందుకు వెళ్లి దుండగుడిని పట్టుకున్నారు, ఈ బత్తుల ప్రభాకర్ పై వివిధ పోలీస్ స్టేషన్ లలో 80 కేసులు ఉన్నాయి,వెంకట్ రెడ్డి చూపిన ఉద్యోగ ధర్మం తెగువ చూసి తెలంగాణ డిజిపి, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి పోలీస్ రియల్ హీరోస్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా పోలీస్ రియల్ హీరోస్ అవార్డ్ అందుకున్నారు, శంకర్పల్లి మున్సిపల్ కు చెందిన మద్రి వెంకటరెడ్డి కి పలువురు ప్రజలు,నాయకులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులు పెండ్లి రోజు




**సనత్ నగర్ (తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) మే 6:** మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులు బల్కంపేట ఎల్లమ్మ, సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారి పెండ్లి రోజును పురస్కరించుకుని మంగళవారం ఆయా ఆలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.**బల్కంపేట....** పెండ్లి రోజు సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే దంపతులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబా, ఈ ఓ కృష్ణ, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, గుడిగే శ్రీనివాస్ యాదవ్, బలరాం, శ్రీలక్ష్మి, నాగలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.**మహంకాళి ఆలయం..**సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పండితులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన ఈవో మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పండితులు ఎమ్మెల్యే దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, రాంగోల్ పేట డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాగులు, ఆంజనేయులు, సతీష్, గణేష్, ఓదెల సత్యనారాయణ, మహేష్ యాదవ్, చంద్రప్రకాశ్, అరుణ్ భట్, కుమార్ యాదవ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## బట్టి విక్రమార్క పర్యటన విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ




**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖల మంత్రి మల్లుబట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిర జల వికాసం అనే నూతన పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పోడు పట్టాలు పొందిన రైతులు వ్యవసాయ రంగంలో ముందుంటూ అభివృద్ధి చెందాలనే ఆలోచనతో జిల్లాలో మొదటిసారిగా పైలట్ ప్రాజెక్ట్ కింద నియోజకవర్గంలోని చంద్రుగొండ మండలం బెండాలపాడ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగింది. కాగా ఈనెల 10న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి వస్తున్న నేపథ్యంలో మంగళవారం బెండాలపాడు గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే పర్యవేక్షించారు. ఏర్పాట్లను ఐటిడిఎ పిఓ బి రాహుల్, స్థానిక ఎంపిడిఓ అశోక్, తహశీల్దార్ సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి కార్యక్రమం విజయవంతం చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ధైర్యంగా ప్రజల ముందుంచిన ముఖ్యమంత్రి అభినందనీయుడు: టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలలో ఆవేదనని వాస్తవ పరిస్థితిని ఉద్యోగ సంఘాలు, తెలంగాణ ప్రజలు గ్రహించాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిదులు డా. సత్యం శ్రీరంగం, బెల్లయ్య నాయక్ (గిరిజన కార్పొరేషన్ చైర్మన్) తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ కొత్త కుట్రలు అప్పుడు విద్యార్థులను రెచ్చగొట్టారు తరువాత రైతులను రెచ్చగొట్టారు, పనిచేయకుండా ఐఏఎస్ లను రెచ్చగొట్టారు కొత్తగా ఇప్పుడు కార్మికులను రెచ్చగొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఉద్యోగ సంఘాలను రెచ్చగొట్టి ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటించేలా పావులు కదుపుతున్నారు.ఒకవైపు ఆర్టీసీ స్ట్రైక్ చేయడానికి ప్రభుత్వానికి నోటీస్ లు ఇచ్చారు. అదే సమయంలో ఉద్యోగ సంఘాలు తాము స్ట్రైక్ కు వెళతాం అని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. ఈరోజు వాళ్ళతో చర్చలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రస్తుతం ప్రభుత్యం ఆర్థిక సంక్షోభంలో ఉంది. వచ్చే ఆదాయం జీతాలకు పథకాలకు సరిపోవడం లేదు బయట అప్పు పుట్టడం లేదు. వాస్తవాలు లెక్కలు. ఆదాయం ముందు పెట్టీ మీరే నిర్ణయించండి..నేను ఏ పథకం ఆపాలి. మీరే చెప్పండి. మీరు ఉద్యమం చేయాలి అనుకొంటే అది ప్రజలమీదనే అని తేల్చి చెప్పాడు.. గతం లో కెసిఆర్ ప్రభుత్వంలో మాట్లాడే దైర్యం ఎన్నడు ఉద్యోగసంఘ లు చేయలేదు. కెసిఆర్ చెప్పిన ప్రతిదానికి తల ఊపడం తప్ప మరో ఆప్షన్ ఉండేది కాదు. జీతాలు 15 తారీకు ఇచ్చిన అడిగే ధైర్యం లేదు. ఒక విధంగా చెప్పాలి అంటే ఉద్యోగస్తుల ను కెసిఆర్ గౌరవంగా ఎన్నడు చూడలేదు..ఉద్యోగ సంఘాల నేతల తోకలు కత్తిరించి..వాళ్ళ జుట్టు గుప్పెట్లో పెట్టుకొన్నాడు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెచేసి ఎంతో మంది కి నెలల తరబడి జీతాలు లేక మరణిస్తే కూడా కెసిఆర్ పట్టించుకోలేదు..ఆర్టీసీ మేఘ కృష్ణారెడ్డి కి కట్టపెట్టడానికి అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. ఎలక్ట్రిక్ బస్ ల కొనుగోళ్లు జరిగిపోయాయి..ఉద్యోగస్తులు బలవంతం చేసి వాలంటరీ రిటైర్మెంట్ కు బలవంతం చేశారు. ఉద్యోగస్తులకు ఎవరూ ఊహించని జీతాలు వస్తూనే ఉన్నాయి. కానీ ఇంకా అసంతృప్తి ఎందుకు. ప్రభుత్వం ఉదాసీనం గా ఉండటమే తప్పా..?మీకు జీతాలు కష్టం గా ఉన్నా1వ తారీకు ఇవ్వడం ప్రభుత్వ తప్పా. వాస్తవాలు తెలుసుకోకుండా మీ పోరాటం ఎవరి మీద చేస్తారు..?అసలు మీరు చేస్తున్న ఉద్యోగానికి మీరూ న్యాయం చేస్తున్నారేమో గుండె మీద చేయి వేసుకొని చెప్పండి అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటే ఏంటి? వచ్చే వాడు చూసుకుంటాడు? వచ్చే వాడు అనుభవిస్తాడు అని బాధ్యత లేకుండా వ్యవహరించి ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ కంటే ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు చెప్పి సహకరించమని కోరడం మంచి పరిణామం అని అన్నారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులతో చర్చలు చేసినప్పుడు వాస్తవాలు బయట పడ్డాయి.గత ప్రభుత్వంలో సమ్మె చేస్తే ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు, ఆ ప్రభుత్వం ఎన్ని బాధలు పెట్టింది అన్ని విషయాలు వాళ్ళ దృషి కి తేగా వాస్తవాలు తెలుసుకొని కేటీఆర్ డ్రామాలు అర్థం చేసుకొన్న కార్మికులు సమ్మె విరమించారు. రేవంత్ రెడ్డి గారిని దూషించిన తీరు. రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను చివరికి, బావమర్ది. ఇయ్యంకుడు నీ కూడా వదల లేదు. పదేపదే దొంగ అని రేవంత్ రెడ్డి గారిని అనడం ద్వారా తాను సంతోష పడుతూ పిచ్చి జోక్స్ తో ప్రక్క వారిని నవ్విస్తూ తన స్థాయి దిగజార్చుకొని ఒక జోకర్ హావభావాలు లతో రేవంత్ రెడ్డి సీఎం పదవికి పనికిరాడు అని చెప్పే ప్రయత్నం చేశాడు. డిల్లీ కి 42 సార్లు వెళ్ళడం తోనే ఖజానా ఖాళీ అయ్యిందని చెప్పడం పెద్ద జోక్.. కెసిఆర్ ఫాం హౌస్ లో పడుకొని పాలన చేస్తే పోలీస్ సచివాలయ సిబ్బంది ప్రతి రోజు ఫాం హౌజ్ కు వెళ్ళడం కెసిఆర్ కోసం కిలోమీటర్ ల కొద్ది పోలీస్ సెక్యూరిటీ కి ఎన్ని వందల కోట్లు ఖర్చు చేశాడో కేటీర్ కు తెలియకపోవడం విచిత్రం అన్నారు. కెసిఆర్ పనికి మాలిన పాలనకు జనం చీకొడితే అధికారం దూరమవుతే ఇంకా సిగ్గులేకుండా మీడియా ముందు తప్పుడు లెక్కలు తప్పుడు మాటలతో రేవంత్ రెడ్డి వారిమీద బురద చల్లడం తో ప్రజలు చీదరించుకొన్నారు.కేటీఆర్ చేసిన తప్పుడు ఆరోపణల కు వెంటనే బుద్ధి చెప్పాలన్నారు.

# శ్రీ సుగవాసి పాలకొండ్రాయుడుకి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నివాళి





**రాయచోటి మే 06:-** శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకు ప్రేరణగా నిలిచిన రాయచోటి పెద్దాయన, శ్రీ సుగవాసి పాలకొండ్రాయుడు మంగళవారం స్వర్గస్థులైన వార్త మమ్మల్ని తీవ్రంగా బాధించిందని కళాశాల చైర్మన్ శ్రీ కే. పి. వి. సుబ్బయ్య తెలిపారు.వారు కళాశాల అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ యువతకు నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రీ సాయి విద్యా సంస్థలు కట్టుబడి ఉన్నాయని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో భగవంతుడు ఆదరణ మరియు ధైర్యాన్ని ప్రసాదించాలని అందరూ మనస్ఫూర్తిగా ప్రార్థించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సంతాప సభలో డా. సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బాలాజీ, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కొద్ది సమయం మౌనం పాటించి, శ్రీ పాలకొండ్రాయుడు గారి సేవలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు.

# పిఎండిఎస్ విధానములో భూమికి సారం



**రామాపురం మే 06:-** మండలం లోని సరస్వతి పల్లి గ్రామం మహిళా రైతు స్వప్న పొలంలో పిఎండిఎస్ నిర్వహించడం జరిగింది ప్రకృతి వ్యవసాయ విధానంలో పిఎండిఎస్ విధానంలో (నవధాన్యాలు) 30 ఎరకాల విత్తనాలను 30 కేజీల చొప్పున పొలములో విత్తడం జరిగింది ఇవి విత్తడం ద్వారా అన్ని రకాల మొక్కల వేర్ల నుండి భూమిలో ఉన్న సూక్ష్మజీవులకు ఆహారాన్ని అందిస్తాయి సూక్ష్మజీవులు ప్రధాన పంటకు కావలసిన పోషకాలను అందించి మంచి పంటలను అందిస్తాయని మంచి దిగుబడి పొందవచ్చని ఎరువు ఖర్చు తగ్గుతుందని ఈ విధానం ద్వారా భూమి మెత్తగా తయారై మంచి ఫలితాలను ఇస్తాదని ఖాళీగా ఉన్న భూములు ఈ పద్దతిని పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పీఎం మధుకర్ మోడల్ మేకర్ సదాశివరెడ్డి ఎల్ వన్ సుధాకర్ మండల ప్రకృతి వ్యవసాయ యాంకర్ సూరం వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శనాయకుడు మాజీ ఎంఎల్ఏ పాలకొండ్రాయుడు

● పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి



**రామాపురం మే 06:-**ఆదర్శనాయకుడు సుగవాసి పాలకొండ్రా యుడు అని మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి అన్నారు. పాలకొండ్రాయుడు పార్థివ దేహాన్ని మోహన్ రెడ్డి సందర్శించి నివాళు లు అర్పించారు. వారి మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులును పరామర్శించారు.మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు ఎం ఎల్ ఏ గా ,ఒక పర్యాయం ఎంపీగా పనిచేసిన పాలకొండ్రాయుడు మృతి తీరనిలోటన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకే పాటుపడ్డారని, ప్రజల హృదయాలలో శాశ్వితంగా నిలిచారని మోహన్ రెడ్డి తెలిపారు.జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,జానం రవీంద్ర యాదవ్,మాజీ కౌన్సిలర్ ఆనంద్ రెడ్డి,కో ఆప్షన్ అయ్యవారురెడ్డి, తిరుపాల్ నాయుడు,సయ్యద్ అమీర్, సుద్దమల్ల జనార్దన్ రెడ్డి, సూరం వెంకట సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి,ఎంపిటీసీ జగన్ మోహన్ రెడ్డి,మాజీ ఎంపిటీసీ సగినాల శివ శంకర్, రాజబాబు, రామచంద్రా రెడ్డి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# నల్లమల్ల అటవీ ప్రాంతంలో అరుదైన దృశ్యం

● రెండు తలల కోతి జననం



**కర్నూలు, మే 06:-** వింత సంఘటనలు ఎన్నో మనకు అబ్బురపరచిన కొన్ని మాత్రమే మన దృష్టికి వస్తున్నాయి మరికొన్ని కాలా గర్భంలో కలుస్తున్నాయి ఎందుకు ఉదాహరణ ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలోని నల్లమల అటవీ ప్రాంతంలో బైర్లూటి టింబర్ డిపో వద్ద ఒక ఆడ కోతి రెండు తలలు ఉన్న కోతిని జన్మనిచ్చింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో అందర్నీ ఆశ్చర్యపరిచింది. నల్లమల్ల అటవీ ప్రాంతంలో అరుదైన జంతు జాలం దాగి ఉందనడానికి ఇదొక నిదర్శనం అని చెప్పవచ్చు. ఇక్కడ ఓ ఆడ కోతి రెండు తలలు ఉన్న కోతి పిల్లలను జన్మనిచ్చింది. రెండు తలలు ఉన్న ఆ కోతి పిల్ల పుట్టిన 12 గంటల తర్వాత మృతి చెందిది. ఈ పిల్లను చూడడానికి ప్రజలు తండలుగా తరలివచ్చారు. ఇలాంటి సంఘటనలు బైర్లూటి ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తాయని ప్రజలు అంటున్నారు.

# ఋతుక్రమ పరిశుభ్రత నిర్వహణ బాలికల గౌరవానికి మరియు శ్రేయస్సుకు చాలా ముఖ్యం: డాక్టర్ జ్యోత్స్న

**ప్రొద్దుటూరు మే 06:-** ఋతుక్రమ పరిశుభ్రత నిర్వహణ బాలికల గౌరవానికి మరియు శ్రేయస్సుకు చాలా ముఖ్యమని వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న తెలిపారు. మంగళవారం పోట్లదుర్తి అంగన్వాడీ కేంద్రం నందు కిషోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాలికలకు ఋతుస్రావం పరిశుభ్రత మరియు బాల్య వివాహాలు వాటి వలన వచ్చే దుష్పరిమానాల గురించి అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోష్ణ ఋతుస్రావం పరిశుభ్రత గురించి మాట్లాడుతూ ఋతుక్రమ పరిశుభ్రత నిర్వహణ బాలికల గౌరవానికి మరియు శ్రేయస్సుకు చాలా ముఖ్యమైనదని, బాలికలందరు ఋతుక్రమ సమయంలో ఇంట్లోనే ఉండకుండా బడికి హాజరు కావాలంటే వారికి ఋతుక్రమం గురించి తప్పకుండా తెలియాలని, పరిశుభ్రమైన నాప్ కిన్ లు వాడుకోవాలని, చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, మంచి పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. అలాగే సి డి పి ఓ ముంతాజ్ బేగం మరియు హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల్యవివాహాలు వాటివలన జరిగే



దుష్పరిమానాల గురించి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని వ్యక్తులందరు బాలలే అని, బాల్య వివాహం వధూవరులలో ఏ ఒక్కరైనా నిర్దేశించిన వయస్సు కంటే తక్కువ వయస్సు అంటే అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేస్తే దానిని బాల్య వివాహం అంటారని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో బాలికల సగటు వివాహ వయస్సు 15 సంవత్సరాలుగా ఉందని, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహల వల్ల కలిగే దుష్ఫలితాల్లో అత్యంత ప్రమాదకరమైనడి చిన్న వయస్సులో గర్భం దాల్చడం అని, బాల్య వివాహలని నిర్మూలించాలంటే తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, పిల్లల తల్లిదండ్రులకు నమ్మకాన్ని కల్పించాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే మీ గ్రామంలోని పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడీ లేదా ఏ యన్ యం గారికి తెలిచేయాలనీ, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కూడా కాల్ చేసి చెప్పవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ రవి శంకర్ రాజు, సూపర్ వైజర్ ఉమా రాణి, ఏ యన్ యం, ఆశ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేతల తలరాత మార్చి వారి జీవితాలకు స్వర్ణయుగంగా మారుస్తాం

● నేతన్నలకు 365 రోజులు పని కల్పించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం

● రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత , జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత

**కర్నూలు, మే 06:-** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేతల జీవితాలను స్వర్ణయంగా మారుస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత , జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.మే ఒకటవ తేదీన నెల్లూరు జిల్లాలో 175 నియోజకవర్గాలకు ఒకటి చొప్పున 175 ఎమ్మెస్.ఎం.ఇ పార్కులకు వర్చువల్ గా భూమి పూజ నిర్వహించిన సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం ఎమ్మిగనూరు మండలం బనవాసి లో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత , జౌళి శాఖ మంత్రి సవిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, చేనేత , జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేతల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు.గత ప్రభుత్వం చేనేతలకు ఎటువంటి మేలు చేకూర్చలేదన్నారు. మంగళగిరిలో చేనేతలు పడుతున్న ఇబ్బందులు దగ్గరుండి చూసినందువల్ల తాను చేనేత జౌళి శాఖ



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తనని పిలిచి చేనేతలను బాగా చూసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు.మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పవర్ లూమ్ కి 500 యూనిట్లు, హ్యాండ్లూమ్ కి 200 యూనిట్లు ఉచిత కరెంట్ అమలు చేస్తున్న మన్నారు.అంతేకాకుండా విశాఖలో 172 కోట్ల రూపాయలతో నిర్మించిన యూనిటీ మాల్ ను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారన్నారు. అందులో మన చేనేతలు తయారుచేసిన వస్త్రాలు ఎగ్జిబిషన్స్ లో నిరంతర%శీ%గా పెట్టుకోవచ్చునన్నారు.ప్రతి చేనేతకు 365 రోజులు పని కల్పించాలనదే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో చేనేతలకు హెల్త్ పాలసీ కూడా ఇవ్వబోతున్నామన్నారు. అదే విధంగా ఇచ్చిన మాట ప్రకారం చేనేతలకు పెన్షన్ కూడా పెంచామన్నారు. మెగా టెక్స్టైల్ పార్క్ ను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. 25 ఎకరాల్లో హ్యాండ్లూమ్ పార్క్ మిగతా భూమిలో



ఇండస్ట్రియల్ టెక్స్టైల్ పార్క్ తీసుకొని వచ్చి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత లను ఆర్థికంగా బలపరచాలనే ఉద్దేశంతో ఇలాంటి పార్కు లను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు.రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చేసిన కృషి వల్ల టెక్స్టైల్ పార్కు సాధ్యమయిందన్నారు. ఎంఎస్ఎంఈ పార్కు లో మొదటి దశలో 22 ఎకరాల్లో మూడు నెలల్లో మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తామన్నారు.మిగిలిన 50 ఎకరాలలో టెక్స్టైల్ రిలేటెడ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశ్రామిక వాడకు ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కూడా ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు బ్రాండ్ వస్త్రాలకు మా సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పంద అధ్యాపకుల ఉద్యోగ భద్రత ఏది?

● మూల వేతనంలో 30% పెన్షన్ చెల్లించాలి ● వయోభారంతో పనిచేస్తున్నా ఒప్పంద అధ్యాపకులను, గెస్ట్ ఫ్యాకల్టీ గా నియమించాలి ● ఇక్కడ ఆంధ్రాలో ఉద్యోగ భద్రత కరువు

అక్కడ తెలంగాణలో ఉద్యోగ భద్రత

**ఉరవకొండ మే 06:-** 3618 మంది రాష్ట్రవ్యాప్తంగా ఒప్పంద అధ్యాపకులు పనిచేస్తు న్నారు. ఒప్పంద అధ్యాపకులు శాశ్వతమైన ప్రయోజ నాలు పొందకుండా పదవీ విరమణ చేస్తున్నారు. మూలవేతనంలో 30% పెన్షన్ గ్రాడ్యుటీ చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి. తెలంగాణ ప్రభుత్వం ఒప్పంద అధ్యాపకులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించింది. అదే తరహాలో ఆంధ్ర ప్రభుత్వం గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని అధ్యాపకులు డిమాండ్ చేశారు. అధ్యాపకులకు ఉద్యోగ భద్రత లేదంటూ సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2000 సంవత్సరం నుంచి వివిధ ప్రభుత్వ కళాశాలలో ఎంతో అంకితభావంతో వారు పనిచేస్తున్నారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో ఇప్పటికే ఒప్పంద అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించారని తెలిపారు.. ఆంధ్ర రాష్ట్రంలో ఒప్పంద అధ్యాపకుల పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఒప్పంద అధ్యాపకుల ఉద్యోగ భద్రత మాత్రం కరువైంది. కనీసం 12 నెలల జీతం కూడా చెల్లించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఒక సంవత్సరం మాత్రమే 12 నెలల పూర్తి వేతనం చెల్లించింది. వేసవి సెలవుల్లో సైత%శీ% ఒప్పంద అధ్యాపకులతో పని చేయించుకుంటూ వేతనం మాత్రం చెల్లించడం లేదని ఆరోపిస్తున్నారు. కొందరు ఒప్పంద అధ్యాపకులకు వయోభారం వెంటాడుతోంది. మరికొందరు వివిధ రోగాల బారిన పడి నానా అవస్థలు పడుతున్నారు. మరి కొంతమంది ఒప్పంద అధ్యాపకులు భౌతికంగా దూరమవుతున్నప్పటికీ ఒప్పంద అధ్యాపకుల కుటుంబ పరిస్థితులు ఆర్థిక స్థితిగతులు కడు దయనీయంగా మారాయి. చేసిన పనికి పూర్తిస్థాయి జీతం చెల్లించకపోగా, వేసవి సెలవుల జీతం చెల్లించటం లేదని బాధిత ఒప్పంద అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వయోభారంతో ఈ నెలాఖరున కొంతమంది ఒప్పంద అధ్యాపకులు విశ్రాంతి పొందుతున్నారు. మూలవేతనంలో 30%పింఛన్, గ్రాచుటీ,తదితర, విశ్రాంత ప్రయోజనాలు కల్పించా లని బాధితులు కోరుతున్నారు. అలాగే కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కొనసాగించే విధంగా అవకాశాలు కల్పించే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ దృష్టికి రాత మూలకంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి ఒప్పంద అధ్యాపకుల వేతన, ఉద్యోగ భద్రత విషయమై చర్చిస్తామని ఒప్పంద అధ్యాపకులకు ఆర్థిక మంత్రి భరోసా ఇచ్చారు. **నూతన కమిటీ ఎంపిక:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద లెక్చరర్ల ఐక్యవేదిక చైర్మన్గా మన్సూర్ అలీ, కన్వీనర్ గా రౌతు గోపిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు వేణుగోపాల్ రాజు తెలిపారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
బుధవారం,
07 మే 2025



# పాలకొండ్రాయుడు భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

● సోదరులు టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రాయచోటి మే 06:–** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి.అన్నమయ్య జిల్లా రాయచోటి మాజీ ఎమ్మెల్యే, రాజంపేట మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు బెంగళూరులో చికిత్స పొందుతూ అనారోగ్యంతో తుది.శ్వాస విడిచారు.వారి నివాసంలో వారి భౌతికాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.వారి పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని అందించాలని ఆ భవంతున్ని ప్రార్థించారు.పాలకొండ రాయుడు మృతి ఆయన కుటుంబంతో పాటు, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు తీవ్ర మనస్థాపానికి గురిచేసిందన్నారు.రాయచోటిలో ఎమ్మెల్యేగా 4 సార్లు, రాజంపేట ఎంపీగా ఒకసారి గెలిచి రాయచోటి నియోజకవర్గం ఎంత అభివృద్ధి పాటలో నడిపించిన ఏకైక నాయకుడు పాలకొండ్రాయిడని అభిమానులు కార్యకర్తలు ప్రజలు అంట తడి పెట్టుకున్నారు మాజీ ఎమ్మెల్యే గడిగోడ ద్వారకనాథరెడ్డి పాలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి కుప్పం నియోజకవర్గ పరిశీలన గాజులు ఖాదర్ భాష తదితరులు పెద్దాయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు

# రైల్వే కోడూరులో డ్రైనేజీ కొరత

● తేలికపాటి. వర్షానికి నీటి కుంటలా మారిన రహదారులు

● రోడ్డు మరమ్మతులు చేయించాలంటూ ప్రజలు ప్రయాణికులు



**ఓబులవారిపల్లి మే 06:–** రైల్వే కోడూరు పట్టణంలో తేలికపాటి వర్షాలకి డ్రైనేజీ కొరత ఉండటంతో రహదారులు నీటి కుంటల మారుతున్నాయి పడిన వర్షపు నీటి చుక్కలు దిగువ ప్రాంతమైన సిద్దేశ్వర సినిమా హాల్ వద్ద నీరు నిలవడంతో విషయకర వాహనాలు ప్రయాణించాలంటే తల ప్రాణం తోక వస్తుందని ప్రయాణికులు పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎన్నిసార్లు ప్రభుత్వాలు మారిన రైల్వే కోడూరు డ్రైనేజీ కాలువలు మరమ్మత్తులు తీరు మారలేదని పలువురు విమర్శిస్తున్నారు అంతేకాకుండా తేలికపాటి చిన్న వర్షం వచ్చినా ఎక్కడ గుంత ఉంటే అక్కడ వరుసపు నీరు నిలువు ఉండడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నట్లు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ఓటమి ప్రభుత్వంలో నాయకులు అధికారులు స్పందించి అటు డ్రైనేజీ ఇటు ప్రాంతంలో ఉన్న రోడ్డులు నిర్మాణాలు పనులను చేపట్టి రోడ్డు ఎత్తు లేపాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

# ప్రజా బంధువు, పెద్దాయనకు అశ్రునివాళి



**రాయచోటి మే 06:–** రాయలసీమ పెద్దన్న, రాయచోటి ముద్దుబిడ్డ, రాజంపేట పార్లమెంట్ రారాజు, పేదల ఆరాధ్యులు, బహుజన బంధువు,రాయచోటి నీ నాలుగు దశాబ్దాల పాటు కంచుకోట గా మలిచిన మహనీయులు, మాజీ పార్లమెంట్ సభ్యులు , మాజీ శాసన సభ సభ్యులు సుగవాసి పాలకొండ్రాయుడు బెంగుళూరు లో చికిత్స పొందుతూ తుది శ్వాశ విడిచారు. పెద్దాయన ఆత్మ కు శాంతి చేకూరాలని కుల మతాలకు వర్గ వైశాల్యాలకు అతీతంగా అశ్రునివాలులు అర్పించారు

# టిడిపి కార్యకర్తలు గుర్తించండి



**రామాపురం మే 06:–** 1983 నుంచి టిడిపి కార్యకర్తగా ఉంటూ టిడిపి అభిమానంతో టిడిపి పార్టీకి జలకలాగా అంటిపెట్టుకొని ఉమ్మడి కడప జిల్లా రామాపురం మండలం ఇప్పుడు అన్నమయ్య జిల్లా మారుమూల మారుమూల గ్రామం అయిన బీదా వాండ్లపల్లి గురిగించుకుంట భాస్కర్ నాయుడు 40 ఏండ్లు నుండి టిడిపి అభిమాని కార్యకర్తగా ఎన్నో అష్ట కష్టాలకు ఓర్చుకుని టిడిపి జెండా మోసిన కార్యకర్తగా ఎదుటి పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన భయపడకుండా ఇటువంటి కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించాలని గుర్తించినప్పుడే అభిమానం చాటుకుంటారని ఆయన ఒక సందర్భంలో మాట్లాడారు ఇలాంటి కార్యకర్తలను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విన్నవించుకున్నారు.

# సుగవాసి పాలకొండ్రాయుడు మృతి కాపు జాతికి తీరని లోటు

● జనసేన పార్టీ నేత డాక్టర్ దాసరి రవిశంకర్



**వేంపల్లి మే 06:–** కడప జిల్లాలోనే కాకుండా రాయలసీమలో గొప్ప రాజకీయ నాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు అని ఆయన మృతి కాపు జాతికి తీరని లోటని జనసేన పార్టీ పులివెందుల నియో జకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠా పురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు.ఆయన మరణ వార్త విన్న దాసరి రవిశంకర్ రాయ చోటికి బయలు దేరి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సంద ర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ...తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడుగా,రాజంపేట మాజీ ఎంపీగా ,రాయచోటి మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన సుగవాసి పాలకొండ్రా యుడు రాయచోటి నియోజ కవర్గ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయ మన్నారు.ప్రజా నాయకునిగా,కడప జిల్లా లోనే కాకుండా రాయలసీమ ప్రాంతంలో పేరున్న ముఖ్య నేత పాలకొండ్రా యుడని కొనియాడారు. ముఖ్యంగా జిల్లాలో ఏకైక కాపు నాయ కులుగా జాతి కోసం ఎంతో సేవ చేశారని చెప్పారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి గా పని చేస్తున్న సుగవాసి బాల సుబ్రహ్మణ్యం టి.టి.డి దేవ స్థానం మాజీ డైరెక్టర్ గా పని చేసిన సుగ వాసి ప్రసాద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాలకొండ్రాయుడు ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని కోరుకుంటున్నానని చెప్పారు.

# డెంగ్యూ,మలేరియాపై అవగాహన కల్పించాలి

● తాళ్లపల్లి పి.హెచ్.పి వైద్యుడు డా.పృథ్వీకుమార్

● జ్వరం సోకిన ప్రతి ఒక్కరికీ రక్త పరీక్షలు

● తాళ్లపల్లిలో ఆశాడే కార్యక్రమం నిర్వహణ



**వేంపల్లె మే 06:–** తమ ఇళ్ల ప్రాంతాల్లో శుభ్రతతో పాటు డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తాళ్లపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డా.పృధ్వీకుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆ పిహెచ్సి కేంద్రంలో ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.పృధ్వీకుమార్ రెడ్డి మాట్లాడుతూ మలేరియా రక్తపూతల టార్గెట్ ని ప్రతి ఆరోగ్య కార్యకర్త పూర్తి చేయాలన్నారు. ప్రతి, బుధ, శని వారాల్లో రక్త పూతలు ల్యాబ్ కి అందజేయాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు.సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం ఆయా సచివాలయం పరిధిలోని ఆరోగ్య, ఆశా కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది ఫీవర్, లార్వా సర్వేలు చేపట్టాలని కోరారు. దోమల పెరుగుదలకు కారణమైన నీటి నిల్వలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు ఫకృద్దీన్, వెంకటలక్ష్మి, అరుణాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన శ్రీ వారి హుండీ ఆదాయం

● రూ. 10లక్షలా, 96వేలు ● రెండు అమెరికన్ డాలర్స్ ● బంగారు మిశ్రమ వస్తువులు:11గ్రాములా 100మిల్లీలు ● వెండి వస్తువులు. 2 కేజీలా, 600గ్రాములు ● 17న పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి మహా రథోత్సవం ● 9నుంచి 20 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు ● బ్రహ్మోత్సవాలకు చకచకా ఏర్పాట్లు

**ఉరవకొండ మే 06:–** అనంతపురం జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కించారు.ఈనెల 9వ తేదీ నుంచి 20 తేదీ వరకు 12 రోజులపాటు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాకే రమేష్ బాబు తెలిపారు.ఇందులో భాగంగా హుండీ లెక్కించారు. రూ 10,96,642లు నగదు ఓనగూరింది. రెండు అమెరికన్ డాలర్స్ వచ్చాయి. బంగారు వస్తువులు 11గ్రాములా, 100 మిల్లీలు రాగా, కాదు నువ్వు ఎట్లా అన్నాను వెండి వస్తువులు 2కేజీలా, 600గ్రాముల వస్తువులు వచ్చాయి. 48 రోజులకు సంబందించిన ఆదాయం ఇది. భారీగా ఆదాయం వచ్చినట్లు ఈఓ సాకే రమేష్ బాబు తెలిపారు.9వ తేదీన శ్రీవారి ఉత్సవమూర్తులు ఆమిద్యాల నుంచి పెన్నాహోబిలం దేవస్థానానికి మేళ తాళాలతో భక్తులు, ఆలయ సిబ్బంది తీసుకొస్తారు. 10 వ తేదీన సాయంత్రం 6:30 కు ప్రాకారోత్సవం జరుగుతుంది. 11వ తేదీన ఉదయం సింహ వాహనంపై అలాగే సాయంత్రం చంద్ర ప్రభావాహనాలపై స్వామివారు ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారని ఈవో రమేష్ బాబు తెలిపారు. 12వ తేదీ గోవాహనం, శేష వాహన ఉత్సవాలు భక్తులు జరుపుకుంటారు. 13వ తేదీ హంస వాహనోత్సవం నిర్వహిస్తారు. 14వ తేదీ హనుమద్వాహనోత్సవం నిర్వహిస్తారు. 15వ తేదీన గరుడ వాహనం నిర్వహించి రాత్రి 8 గంటలకు స్వామివారికి ఇరువురు దేవేరులతో అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు రమేష్ బాబు తెలిపారు. 16వ తేదీన స్వామివారికి సూర్యప్రభ, ఐరావత వాహన ఉత్సవాలు నిర్వహిస్తారు. 17వ తేదీ ఉదయం మడుగుతేరు నిర్వహిస్తారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహు డి మహా రథోత్సవం నిర్వహిస్తారు. 18వ తేదీ స్వామివారు అశ్వ వాహనంపై ఊరేగుతారు. 19వ తేదీ ఉదయం ధ్వజారోహణం నిర్వహించగా సాయంత్రం షయన వస్త్రావు వేడుకలు నిర్వహిస్తారు. 20వ తేదీన స్వామివారి ఉత్సవ విగ్రహాలు యధావిధిగా పూజలు ముగించుకొని ఆమిదాలలోని శ్రీ పెన్నోబిలేశ్వరుని దేవస్థానానికి చేరుకుంటాయి. గ్రామ ప్రజల నీరాజనాలు అందుకుని పూజలు ముగించుకున్న పిమ్మట దేవస్థానంలో భద్రపరుస్తారని ఈవో సాకే రమేష్ బాబు తెలిపారు.



# వేణుగోపాలస్వామి ఆలయ ప్రారంభోత్సవ పూజలు



**పత్తికొండ మే 06:–**కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హొసూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన వేణుగోపాలస్వామి ఆలయ ప్రారంభోత్సవ పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రమేష్ కు వేణుగోపాలస్వామి ఆలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమాలు మే ఏడో తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. 9వ తేదీ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. మాలగొండ రోసన్న యాదవ్,మాలగొండ జయమ్మ మా దంపతులు ఆలయ నిర్మాణ కర్తలని తెలిపారు.

# ఆర్.డి.టి,నిధులు నిలిపివేసి అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

● జిల్లా యువసేన అధ్యక్షుడు, వి.సి.కె,పవన్ కుమార్



**బొమ్మనహల్ మే 06:–** అనంతపురం జిల్లాలోని ప్రభుత్వానికి సమాంతరంగా,పేద బడుగు బలహీన,వర్గాల ప్రజలు అభివృద్ధి కోసం,నిస్వార్థంగా పనిచేస్తున్న ఆర్డిటి సంస్థకు విదేశాల నుంచి వస్తున్న నిధులను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం చాలా బాధాకరమని,ఇది ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి అడ్డుకోవడమే అవుతుందని భారతీయ అంబేద్కర్ సేన జిల్లా యువసేన అధ్యక్షుడు,వి.సి.కె,పవన్ కుమార్, ఆవేదన వ్యక్తం చేశారు,ఇ కార్యక్రమంలో పవన్,మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ 1969 నుంచి కరువు పీడిత అనంతపురం జిల్లాలోని దళిత,గిరిజనులు,బలహీన వర్గాలకు, తిండి,విద్య,వైద్యం,ఇల్లు, సమకూ ర్చి,మరి ముఖ్యంగా పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు,బాటలు వేస్తూ,మంచి విద్యను అభ్యసిస్తూ ఉన్నత స్థాయికి ఎదిగేలా,మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతూ, వికలాంగులకు,రైతులకు, చేయూతనిస్తూ,ఎన్నెన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ కొనసాగిస్తుందన్నారు,అన్ని సౌకర్యాలతో హాస్పిటల్స్ ను ఏర్పాటు చేసి మెరుగైన ఉచిత వైద్యాన్ని అందిస్తున్న సంస్థ ఒక ఆర్డిటి సంస్థ అని తెలియజేశారు, ఇలాంటి సంస్థకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎఫ్.సి.ఆర్,ఏ,(ప్యారిస్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యువల్ చేయకుండా నిలిపివేయడం అంటే పేదల అభివృద్ధికి మోకాలడ్డడమే అవుతుందన్నారు,ప్రస్తుతం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని,ఆర్డిటికీ,ఎఫ్.సి.ఆర్.ఏ,ను పునరుద్ధించడానికి కేంద్ర ప్రభుత్వంతో తప్పక చర్చలు జరపాలన్నారు,అనంతపురం జిల్లాలోని ఆర్.డి.టి,సేవలను నిలిపివేస్తే,ఎస్సీ,ఎస్టీ,వర్గాల ప్రజలు చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని,ఆర్డిటి సంస్థ సేవలు మనగడం కోసం,మనమందరం కలిసికట్టుగా కృషి చేయలన్నారు,

# ఆశలకు ఓఆర్ఎస్,ప్యాకెట్లు పంపిణీ చేసిన వైద్యాధికారి డాక్టర్,చెల్లా శ్రీలక్ష్మి

**బొమ్మనహల్ మే 06:–** మండల కేంద్రంలోని,స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న,ఆశ కార్యకర్తలు, సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో, వైద్యాధికారి డాక్టర్ చెల్లా శ్రీలక్ష్మి,వారి ఆధ్వర్య ంలో, ఆశా కార్యకర్తలకు,ఓఆర్ఎస్ పాకెట్స్ అందజేయడం జరిగినది, వారు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలం, సందర్భంగా, భానుడి ప్రభావం ఎక్కువగా ఉండడం వల్ల, తప్పకుండా ఉపాధి హామీ పథకం కూలీలకు, వృద్దులకు,చిన్నారులకు, ఇ యొక్క ఓఆర్ఎస్ ప్యాకెట్లను తప్పకుండా,ఇవ్వాల్సిందిగా తెలియజేశారు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,యన్. ఈశ్వరయ్య, పిహెచ్ఎన్,చిలకమ్మ హెల్త్ సూపర్వైజర్ లు,డి.పి, యుగంధర్,రుక్మిణి,స్టాఫ్ నర్స్,రోజా మరియు ఏ.ఎన్.మ్,లు,ఆశలు, పాల్గొన్నారు,





# రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

**పోరుమామిళ్ల మే 06 :-** మండలం తిమ్మారెడ్డి పల్లెకు చెందిన లక్షుమ్మ అనే (51) మహిళ ఆమె కుటుంబం బద్వేల్ నుండి పోరుమామిళ్ల కు బైకు పై వస్తున్నా మార్గాంలో పట్టణ సమీపంలో ఉన్న ప్రభుత్వం డిగ్రీ కాలేజ్ వద్ద టిప్పర్ ఢీ కొనడం తో అక్కడిక్కడే మృతి చెందిందని స్థానికులు సమాచారం మేరకు వివరాలల్లోకి వెళ్తే బద్వేల్ కోర్టు నుండి బైక్ పై ముగ్గురు వస్తుండగా ప్రమాదం లో ఇద్దరు సురక్షంగా బయట పడగా, ఒకరు మృతి చెందారని సమాచారం.

# జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు నిర్వహించాలి



**వేంపల్లి మే 06:-** తాళ్ళపల్లి ప్రాధమిక అరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమము వైద్యాధికారి డాక్టర్: పృద్వి కుమార్ రెడ్డి. ఆద్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత గురించి మలేరియా, డెంగ్యూ వ్యాదుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో వైద్యాధికారి డాక్టర్:పృద్వి కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలకు మలేరియా రక్తపూతల టార్గెట్ ను ప్రతి ఆరోగ్య కార్యకర్త పూర్తి చెయ్యాలని,ప్రతి బుధవారం, ప్రతి శనివారం రక్తపూతలు ల్యాబ్ కు ఇవ్వాలి అని,గ్రామాలలో ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని డాక్టర్:పృద్వి కుమార్ రెడ్డి అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ప్రతి శుక్రవారం సచివాలయం పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని, మరియు దోమలు పెరుగుదలకు కారణమైన నీటి నిల్వలను తొలగించాలి అని ప్రజలకు గ్రూప్ మీటింగ్ లు పెట్టి, దోమ లార్వాను ప్రజలకు చూపించి దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోధ వ్యాది. మెదడు వాపు వ్యాది వస్తాయి అని ప్రజలకు తెలియజేయాలి అని సిద్దయ్య అన్నారు.ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్,షఫీ వున్నిస బేగం.సి.హెచ్.ఓ వెంకటరత్నం, యం.పి.హెచ్.ఈ.ఓ. బాబా ఫక్రుద్దీన్. సూపర్ వైజర్ లు వెంకట లక్ష్మమ్మ, అరుణ దేవి, ల్యాబ్ టెక్నీషియన్ హరి ప్రసాద్, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పలువురు నిరుపేదలకు చెక్కులు పంపిణీ చేసిన కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి

**- జనసేన రాయలసీమ కన్వీనర్ జోగినేని మనీలు**

**ఓబులవారిపల్లి మే 06:-** రైల్వే కోడ్ నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి పుల్లంపేట చిట్వేలి తదితరు మండలాలకు సంబంధించిన నిరుపేదలకు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది వారికి ఆర్థిక సహాయం ద్వారా ఆరు లక్షల లోపు సీఎం సహాయ నిధిని మంగళవారం రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి మరియు కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి రాయలసీమ జనసేన కన్వీనర్ జోగినేని మనీలు చేతులమీదుగా బాధితులకు సీఎం సహాయ నిధిని పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఎంతోమందికి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షలాది రూపాయలు పార్టీలకతీ తంగా సీఎం సహాయ నిధిని పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు ముందు ముందు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులందరికీ అందజేయడం జరుగుతుందని వారు సూచించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ పోడు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అను'మతి' లేని శ్రీ చైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకోండి

**● ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎదుట ధర్నా**



**ఉరవకొండ మే 06:-** అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు ఫీజుల దోపిడీ అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని కోర్ట్ రోడ్డు దగ్గర ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతు నాయుడు కుళ్లాయి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా సంవత్సరం ప్రారంభం కాక మునుపే శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఇప్పుడు చేసుకుంటే ఒక ఫీజు జూన్ లో చేసుకుంటే ఒక ఫీజ్ అని తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని మండిపడ్డారు.. పుస్తకాల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు, ఒకటవ తరగతికి 9,000 నుంచి 15 వేల రూపాయల వరకు పుస్తకాలు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు నిబంధనల ప్రకారం విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఒక రూములలో డంపు చేసుకొని వేల రూపాయలకు పుస్తకాలు అమ్ముతున్నారని మండిపడ్డారు,, ప్రభుత్వం నిర్ణయించిన గ్రూపులు పెట్టకుండా టెక్నో సి బ్యాచ్ ఐకాన్ ఐపిఎల్ ఎంపీఎల్ ఒలంపియాడ్ ఈ టెక్నో రకరకాల గ్రూపుల పేర్లు ఏర్పాటు చేసుకొని ఒక గ్రూపుకి ఒక ఫీజు నిర్ణయించి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు, జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఫీజు నియంత్ర కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు, ముందస్తు అడ్మిషన్లు పుస్తకాల వ్యాపారం అనుమతులు లేని విద్యా సంస్థలపై డీఈవో గారు తక్షణమే ప్రత్యేకమైనటువంటి కమిటీని వేసి జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల చేస్తున్న విద్యా దోపిడి ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహ యాదవ్ వెంకట్ నాయక్ చందు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఉమామహేష్ కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ ప్రవీణ్ ఆశిష్ సుఫియాను గణేషు కెవిఆర్ బాబు తరుణ్ వరుణ్ కార్తిక్ మురళి తదితరులు పాల్గొన్నారు

# ఈ శ్రమ్ కార్డులపై అవగాహన సదస్సు



**కర్నూలు మే 06:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కర్నూలు జి. కబర్థి వారి సూచనల మేరకు, బి. లీలా వెంకట శేషాద్రి,కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు మంగళవారం స్థానిక ఎంపీడీఓ మీటింగ్ హాల్, కర్నూలు నందు గవర్నమెంట్ స్కూల్స్ లో మధ్యాహ్న భోజన పథకానికి వంట చేసే వారు వారి సహాయకులకు ఈ శ్రమ్ కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఈ శ్రామ్ కార్డులు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమాద్రి,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గారు వీరికి ఈ శ్రామ్ కార్డులు ఈ శ్రామ్ పోర్టర్ లో ఎలా నమోదు చేసుకోవాలో వివరించారు. ఈ కార్డులు పొందిన వారికి ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రతా పథకాలు వివిధ సంక్షేమ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. మరియు ప్రతి ఒక్క కార్మికునికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల ప్రమాద మరణ బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 74 మంది కి ఈ సదస్సు లో ఈ శ్రమ్ కార్డ్స్ అందించా మని తెలిపారు.ఈ కార్యక్రమం మండల్ ప్రజా పరిషత్ ఆఫీసర్ రఘునాథ్, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీస్ డిసిబి సెక్రటరీ నాగరాజు, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్లు వసంత లక్ష్మి, విజయకుమారి ల ఆధ్వర్యంలో విజయవంతమైనదని జడ్జి గారు తెలిపారు. ఉచిత ఉచిత న్యాయ సహాయం లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై వారికి అవగాహన కల్పించారు.

# మూడవ రోజు సింహ వాహనం



**ప్రొద్దుటూరు మే 06:-** పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో నవాహ్నిక దీక్షతో అనగా తొమ్మిది రోజుల దీక్షతో జరుగుతున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు స్వామి, అమ్మవార్లకు సింహ వాహన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు, గవ్యాంతర పూజలు, మండప పూజలు, దీక్షా హోమాలు, గ్రామ బలిహరణ, సాయంత్రం మండప పూజలు, దీక్షాహోమం, గ్రామ బలిహరణ, ఉత్సవ మూర్తులు పురవీధులలో సింహ వాహనంపై గ్రామోత్సవం, శ్రీ నటరాజ కళాక్షేత్రం వారిచే 40 మంది చిన్నారులచే కూచిపూడి మరియు శాస్త్రీయ నృత్య ప్రదర్శన నాట్య విశారద పి. మొహియద్దీన్ ఖాన్ వారిచే కార్యక్రమాలు చాలా ఘనంగా జరిగాయి. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి వారిని అమ్మవారి దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. కే.రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

# ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**● ప్రజల పక్షాన వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుంది: వైఎస్సార్సీపీ నాయకులు**



**పులివెందుల మే 06:-** వైఎస్సార్సీపీ నాయకులు పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, ఆర్టీఐ వింగ్ అధ్యక్షులు మారుతి రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కార్తీక్ , విద్యార్థి విభాగం అధ్యక్షులు పోరెడ్డి జశ్వంత్ రెడ్డి లు మాట్లాడుతూ పులివెందుల లో ప్రభుత్వం అందించే బియ్యం గింజలు పొందాలంటే కూలీ పనులు చేసుకొనే జీవులకు ఒక్క రోజు కూలీ పోవాల్సిందే అనే చందంగా అధికారులు కార్డు దారులకు బియ్యం పంపిణీ చేయడం జరుగుతోంది అని, గతం లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి తమ ఇంటి వద్దకే వెళ్లి ఎండియూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేసేవారని, కానీ ప్రస్తుతం పులివెందుల లో పరిస్థితి దారుణంగా తయారయ్యిందని, రేషన్ డీలర్ లు తమకు వచ్చిన స్టాక్ ను ఎండీయూ వాహనదారులకు ఇవ్వకుండా అరకొర గా, సమయ పాలన లేకుండా తూతూ మంత్రంగా తమ అనధికార స్టాక్ పాయింట్ లను రేషన్ షాప్ లగా మార్చుకుని బియ్యం పంపిణీ చేస్తున్నారనీ, కూలీ పనులు చేసుకునే వారు రేషన్ పొందాలంటే కచ్చితంగా ఒక్కరోజు సెలవు తీసుకుని రేషన్ షాప్ ల దగ్గర నిరీక్షించాల్సిందే అని, అసలు రేషన్ షాప్ డీలర్ లకు రేషన్ పంపిణీ చేయడానికి ప్రభుత్వం అధికారికంగా ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదని కానీ ఎండీయూ ఆపరేటర్ లను జీతం రాకుండా చేస్తాం అంటూ బెదిరించి ఎండీయూ ఆపరేటర్ లు తమ బయోమెట్రిక్ ద్వారా రేషన్ డీలర్ వద్దే ప్రజల వేలిముద్రలు తీసుకొని రేషన్ బియ్యం పంపిణీ చేస్తు న్నారని, రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా ఇక్కడ ఇంత తతంగం జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని కనీసం ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రేషన్ బియ్యం ఇంటి ఇంటికి పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలని వైఎస్సార్సీపి తరుపున డిమాండ్ చేశారు.

# అన్నారెడ్డి పేరమ్మ నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



**వేముల మే 06:-** మండలం చింతల జూటూరు గ్రామానికి చెందిన అన్నారెడ్డి పేరమ్మ (80 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారులు లక్ష్మీరెడ్డి, నిరంజన్ రెడ్డి, విశ్వేశ్వర రెడ్డి,కుమార్తె శివకుమారి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నిషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైద్రాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి కుటుంబం ముందుకు రావాలని , అంధుల కు చూపు ఇచ్చి అంధ రహిత సమాజ నిర్మాణం కొరకు కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం చేసేందుకు 9966509364 లేదా 7093204537 లకు సంప్రదించి ఈ నేత్రదాన బృహత్కార్యం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటు ంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవా సమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# గంగ జాతర ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి మే 06:-** తాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం వివిధ శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లు, ఆలయంలో భక్తుల దర్శనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే మార్గంలో ఇబ్బందులు కలగకుండా మార్కింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని మార్గాల్లో తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పొంగళ్ళు పెట్టే ప్రాంతాల్లో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని అన్నారు. భక్తులకు త్రాగునీరు అందేలా పలు చోట్ల కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సమయంలో భక్తులు సమన్వయంతో వ్యవహరించాలని, వృద్ధులు, పిల్లలు పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని భక్తులకు సూచించారు. ఆలయంలో ప్రదక్షిణలు చేసే సమయంలో, దర్శనానికి వెళ్ళే మార్గంలో ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట డి ఎస్పీ భక్తవత్సలం, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, ఈ.ఈ.లు తులసి కుమార్, రవీంద్ర, ఆలయ ఈ.ఓ. జయకుమార్, డీసీపీ మహాపాత్ర , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, పాల్గొన్నారు.



# వక్ఫ్ చట్ట సవరణ జన జాగరన అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్‌లో బీజేవైఎం భారీ ర్యాలీ...

**● ముస్లింలకు మేలు చేసే వక్ఫ్ పై కొందరిది అనవసర రాద్ధాంతం ● ఇన్నేళ్లు వక్ఫ్ బోర్డు ఎవరి సంక్షేమం ,అభివృద్ధి కోసం పనిచేసింది.? ● వక్స్ సవరణ బిల్లుతో ముస్లిం సమాజానికి ప్రయోజనం... ● మైనారిటీలోని అన్ని వర్గాలపేదల అభ్యున్నతి.. ● బిజెపి జిల్లా అధ్యక్షులుగంగాడి కృష్ణారెడ్డి...**







**కరీంనగర్,మే 06:–** వక్ఫ్ చట్ట సవరణ జన జాగరన అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కరీంనగర్ లోని కోర్టు చౌరస్తా నుండి తెలంగాణ చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్స్ సవరణ చట్టంపై కొందరు అపోహతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమన్నారు. మరికొందరు వక్స్ సవరణ బిల్లుపై పనిగట్టుకుని అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్స్ పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు. వక్స్ సవరణ చట్టం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి తప్ప , ఏలాంటి నష్టం లేదన్నారు. ముఖ్యంగా ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్స్ బోర్డు తో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని , అందుకే సవరణ చట్టాన్నివ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో డిఫెన్స్ కు18 లక్షల ఎకరాలు, రైల్వే కు 12 లక్షల ఎకరాలు, వక్స్ కు ప్రస్తుత లెక్కల ప్రకారం 9.4 లక్షల ఎకరాల భూమి కలిగి ఉన్నాయన్నారు. ఆర్మీ, రైల్వే తర్వాత దేశంలోనే అతిపెద్ద మూడవ భూ యజమానిగా ఉన్న వక్స్ బోర్డు,లక్షల కోట్ల ఆస్తి ,సంపద కలిగి ఉండి ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. 1954, 1995, 2013లలో దేశానికి ప్రధానులుగా పని చేసిన నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లు వక్స్ కు సర్వ హక్కులు అధికారాలు కట్టబెట్టి , మత ఆస్తుల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక కోర్టును కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. నాడు కాంగ్రెస్ వక్స్ కి సర్వక్కులు దార పోయడం నేడు శాపంగా మరి, అనేక సమస్యలకు మూలంగా నిలిచిందన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం భూములు క్రయ, విక్రయాలు, గిఫ్ట్ డీడ్ లు చట్టబద్ధంగా జరగాలని చట్టం ఉంటే, వక్స్ కు మాత్రం ఆ చట్టం వర్తించకుండా పోయిందన్నారు. చట్టం, న్యాయం, ఓకే రాజ్యాంగం ఉండాల్సిన దేశంలో వక్స్ విషయంలో లేకపోవడం దారుణమన్నారు. ఒకసారి వక్స్ వక్స్ బోర్డు తమదే భూమి అని డిక్లేర్ చేసిన, గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ఆ స్థలం వక్స్ బోర్డుకి చెందుతుందన్నారు. చట్టబద్ధమైన డాక్యుమెంట్లు కలిగిన భూ యజమాల ఆస్తిని కూడా వక్స్ బోర్డు తీసుకునే అధికారాలు ఉన్నాయని, డాక్యుమెంట్తో పని లేకుండా చెవిలో చెప్పిన కూడా డాక్యుమెంట్ అయ్యేస్థితి వక్స్ కు అధికారం కల్పించారని, దీన్నిబట్టి పరిస్థితి ఎంత దారణమో అనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రపంచంలో ఉన్న ఏ ముస్లిం దేశంలో కూడా వక్స్ లాంటి చట్టం లేదనీ, కానీ కాంగ్రెస్ మైనార్టీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం వక్స్ బోర్డుకు సూపర్ పవర్స్ ఇచ్చి దేశంలోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. దీంతో దేశంలో వక్స్ ల్యాండ్ లు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రతి గ్రామంలో వక్స్ భూములు ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ వక్స్ భూములు ఎవరి చేతిలో ఉన్నాయని విషయంపై, లక్షల కోట్ల విలువచేసే భూములు కలిగి , కోట్లాది రూపాయల ఆదాయం కలిగిన వక్ఫ్ బోర్డు వ్యవహారాలు సక్రమంగా లేకుండా, పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, ఎవరికి జవాబుదారీగా ఉండడం లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం వక్స్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్స్ పై (సవరణ) చట్టం 2025 ప్రవేశపెట్టిందన్నారు. వక్స్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని , సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అవినీతిపరుల నుంచి ఆస్తులను రక్షించేందుకు , పారదర్శకత, డిజిటలైజేషన్ , అవినీతికి అడ్డుకట్ట, అక్రమార్కులపై చర్యల తో పాటు సాధికారత అంశాలకు ప్రాధాన్యమిస్తూ మోడీ ప్రభుత్వం వక్స్ పై సవరణ (సంస్కరణ)లు చేపట్టిందన్నారు. అందులో భాగంగా వక్స్ కి చెందిన ప్రతి అంగుళాన్ని డిజిటలీకరణ చేసి పారదర్శకంగా బోర్డును నిర్వహించే వ్యవస్థ తీసుకువచ్చిందన్నారు. కబ్జాకు గురైన వక్స్ ఆస్తులను రక్షిస్తూ, కబ్జాదారుల భరతం పట్టే పని చేసిందన్నారు. వక్స్ బోర్డులో జరుగుతున్న దోపిడీని అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటూనే, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించారని, కుటుంబ వక్స్ లలో వారసత్వ హక్కులు లభించే విధంగా చట్టంలో మార్పులు జరిగాయని తెలిపారు. వక్స్ పై సవరణలు చేపట్టి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు మోదీ సర్కార్ తెరదించిందన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో వక్ఫ్ సవరణ జన జాగరణ అభియాన్ కన్వీనర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కో కన్వీనర్, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, యువ మోర్చ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాముల శ్రీకాంత్, శశిధర్ రెడ్డి ,నాయకులు పుప్పాల రఘు, నాగసముద్రం ప్రవీణ్ , మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు సమీ పర్వీజ్ , బిజెపి, బీజేవైఎం నాయకులుఅశోక్,సంపత్,అనిల్,సాయి,అజయ్,జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా అధికార ప్రతినిధులు రమేష్,ప్రసన్న,సాయి కృష్ణరెడ్డి,ప్రశాంత్, పొన్నాల రాం,అరుణ్,ప్రదీప్,శివారెడ్డి,బండి సాగర్,వినయ్,వంశీకృష్ణ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

---

## మాజీ బిఆర్ఎస్ కో ఆప్షన్ మెంబర్ ఆసిఫ్ హబీబ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక...

**తిమ్మాపూర్,మే 06:–** మంగళవారం రోజున మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ మాజీ బి.ఆర్.ఎస్ పార్టీ కో ఆప్షన్ మెంబర్ ఆసిఫ్ హబీబ్ మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద చేరడం జరిగింది. ఆసిఫ్ కి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తదుపరి ఆసిఫ్ హబీబ్ సంతోషం వ్యక్తం చేస్తూ మీడియాతో మాట్లాడుతూ, రాజకీయాలలో అంతిమ లక్ష్యం ప్రజల శ్రేయస్సు ప్రజల సంక్షేమం పై దృష్టి పెట్టడమే నా లక్ష్యం, కావున కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తానని ఆసిఫ్ హబీబ్ తెలిపారు.



## భూ భారతి చట్టం ఆధారంగా భూ సమస్యల పరిష్కారం

**● హనుమకొండ జిల్లాలో పైలట్ మండలంగా ఎంపికైన నడికూడ మండలంలోని సర్వాపూర్, ముస్త్యాలపల్లి గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు ● భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**పరకాల, మే 06:–** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టం ఆధారంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం సర్వాపూర్, ముస్త్యాలపల్లి గ్రామాల లో భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సులను అధికారులు నిర్వహించారు.ఈ రెవెన్యూ సదస్సులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుకు జిల్లాలో నడికూడ మండలాన్ని ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. రెవెన్యూ సదస్సులో రైతులు అందించే విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో 1954లో కాస్ర పహాణి ద్వారా భూ రికార్డులకు సంబంధించి బేస్ డాక్యుమెంట్ ఉండేదన్నారు. 2020 లో ధరణి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. గతంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేదిగా కొత్తగా తీసుకువచ్చిన ధరణి చట్టం ఉండాలి కానీ దాని ద్వారా భూ సమస్యలు ఇంకా ఎక్కువ అయ్యాయని అన్నారు. ధరణి చట్టం గ్రామాలలో భూ సమస్యలు కుటుంబాల మధ్య విభేదాలకు కారణమైందన్నారు. గతంలో భూ రికార్డులలో పట్టాదారులు ఉన్నప్పటికీ ఖాస్తు కాలమ్ లో అనుభవదారు కాలమ్ ఉండేదన్నారు. ధరణి అమల్లోకి వచ్చిన తర్వాత అనుభవదారు కాలమ్ ను తీసేసారని అన్నారు. అనుభవదారు కాలమ్ తీసివేయడం పెద్ద తప్పిదమన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రావడానికి రైతులు ప్రధాన భూమిక పోషించారని అన్నారు. పైలెట్ గా ఎంపికైన నడికూడ మండలంలో రైతులు సూచించిన సమస్యలను క్రోడీకరించి ఈ నెల చివరినాటికి ఈ గ్రామాలకు సంబంధించి భూ సమస్యలను తహసిల్దార్ ఆర్డీవోలు తగిన పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. సర్వేయర్లు లేకపోవడంతో అనేక చోట్ల సర్వే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, దీనిలో భాగంగానే ప్రత్యేకంగా సర్వేయర్లను నియమిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం కావాలన్నారు. 1954 లో వచ్చిన కాస్రా పహాని బేస్ గా ఉందో అదేవిధంగా భూభారతి చట్టం భూ సమస్యల నమస్కారానికి బేస్ గా ఉండాలనేది ప్రభుత్వ ఉద్దేశమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు పెట్టుకున్న రైతులకు వారి చుట్టుపక్కల ఉన్నవారికి నోటీసులు అందించి క్షేత్రస్థాయిలో విచారించి నెలాఖరు వరకు పరిష్కారమవుతాయన్నారు. పైలెట్ మండలంలో ఉన్న నడికూడ మండలంలో 90 శాతం వరకు భూ సమస్యలు నెలాఖరు వరకు పరిష్కారమవు తాయన్నారు. మిగిలిన 10 శాతం సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. సమస్యలు ఉన్న రైతులు అర్జీలను అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, హనుమకొండ డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్, నడికూడ తహసిల్దార్ నాగరాజు, ఇతర అధికారులతో పాటు స్థానిక రైతులు, పాల్గొన్నారు.







---

## ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**● జిల్లాలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు: హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





**నడికూడ, మే 06:–** జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద టార్పాలిన్ కవర్లను సరిపోను అందుబాటులో ఉంచామని, వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం చౌటపర్తి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, చేసిన ఏర్పాట్లను కలెక్టర్ అధికారులు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులు, నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు.అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 150 ఐకెపి, పిఎసిఎస్ ల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దాదాపుగా 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. చౌటపర్తిలోని ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎనిమిది వందల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని, ఇంకా 600 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో దాదాపుగా 50 శాతం పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిందన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలోనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సన్నధాన్యం విక్రయించిన రైతుల వివరాలను నమోదు చేశామని, వారికి త్వరలోనే ప్రభుత్వం నుంచి బోనస్ డబ్బులు కూడా అందు తాయన్నారు. వర్షం, వాతావరణ పరిస్థితులను గురించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏమైనా తడిసిన ధాన్యం ఉన్నట్లయితే తొందరగా మిల్లులకు తరలించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బాగా నాని ఉన్న దాన్యం సమస్య ఎక్కడ రాలేదన్నారు. వర్షానికి ధాన్యం తడవకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారని అన్నారు. రెండు మూడు రోజులపాటు వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హనుమకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ నాగరాజు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# అప్పుల భారంతో కౌలు రైతు ఆత్మహత్య



**జైపూర్ : మే 06:-** జైపూర్ మండల ంలోని పౌనూర్ గ్రామా నికి చెందిన భౌతు శంక రు (45 ) అనే కౌలు రైతు చికిత్స పొందుతూ మంగళ వారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ ప్రతి సంవత్సరం ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూండేవాడు పంటలు సాగు చేసేందుకు రూ. ఆరు లక్షలు అప్పు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఇటీవల అకాల వర్షానికి గాలి దుమారానికి వరి పొలం నేలవాలడంతో దిగుబడి తక్కువ వచ్చిందని చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపం చెంది సోమవారం ఇంట్లోనే పురుగుల మందు తాగాడు గమనించిన కుటుంబీకులు మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య రాజేశ్వరి ముగ్గురు కూతుళ్లు, ఉన్నారు. కుటుంబీకులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీ పోలీసులు తెలిపారు.

# సిఐఎల్ కార్మికులకు డ్రెస్ కోడ్ రూ.12,500 ఆమోదం..

- మంద నరసింహారావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు



**గోదావరిఖని: మే 06:-**కోల్ ఇండియా అపెక్స్ జెసిసి సమావేశం మంగళవారం న్యూఢిల్లీలో సిఐఎల్ చైర్మన్ పిఎం ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐఎల్ డైరెక్టర్ (మానవ వనరులు) వినయ్ రంజన్, యూనియన్ ప్రతినిధులు నాథులాల్ పాండే(హెచ్ఎంఎస్), రామేంద్ర కుమార్ (ఎఐటియుసి), నుండి రామానందన్(సిఐటియు), బిఎంఎస్ లక్ష్మారెడ్డి పాల్గోన్నారు. కోల్ ఇండియా ఉద్యోగుల డ్రెస్ కోడ్ కోసం రూ. 12,500/- చెల్లించేందుకు ఆమోదించారు. జనరల్ అసిస్టెంట్ నుండి చైర్మన్ కోల్ ఇండియా వరకు ఒక డ్రెస్/ఒక రంగు ఉండాలని, నాణ్యత లేమి వస్త్రాలు కాకుండా మంచి నాణ్యత గల దుస్తులను వాడాలని యాజమాన్యంపై కార్మిక సంఘాలు ఒత్తిడి తెచ్చారు. పురుషులకు నేవీ బ్లూ ప్యాంటు, స్కై బ్లూ షర్ట్, మహిళా సిబ్బందికి మెరూన్ కలర్ కుర్తీ, నల్ల సల్వార్ మరియు దుపట్టా, అంచుతో మెరూన్ బ్యాక్‌గ్రౌండ్ చీర, నల్ల బ్లౌజ్ ధరించాలన్నారు. కార్మికులందరికీ నాణ్యత గల వస్త్రాల కొరకు కోల్ ఇండియాలో కుదిరిన ఒప్పందాన్ని సింగరేణిలోను అమలు చేయాలని జెసిసిఐ సభ్యులు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింగరావు డిమాండ్ చేశారు.

# నూతన సిఐని కలిసిన నర్సంపేట రూరల్ మండలం అధ్యక్షులు తనుగుల అంబేద్కర్

**నర్సంపేట మే 06:-** నర్సంపేట నూతన సీఐగా పదవి బాధ్యతలను చేపట్టిన లేతాకుల రఘుపతి రెడ్డి ని నర్సంపేట పట్టణ బీజేపీ పార్టీ బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన నర్సంపేట బీజేపీ నాయకులు నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్.ఈ కార్యక్రమంలో నర్సంపేట రూరల్ జనరల్ సెక్రెటరీ బట్టు మదన్, ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, దుంకోజు మహేష్,కార్యదర్శిలు తండా శ్రీనాథ్, పుట్ట రోహిత్, సిద్దు, సుశాంత్, సంత్తు తదితరులు పాల్గొన్నారు..






# ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇంటిని తొలగించాలి

**మంథని: మే 06:-** మంథని మండలంలోని కాన్సాయిపేట్ గ్రామానికి చెందిన కుడుదల పోచయ్య ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఇంటిని వెంటనే తొలగించాలని కాన్సాయిపేట్ గ్రామస్తుడు కుడుదుల రాజయ్య జిల్లా కలెక్టర్ ను కోరారు. మంగళవారం రోజున మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజయ్యకు గ్రామంలో పాత ఇంటి నెంబర్ 1-94 పై పాత ఇల్లు ఉండేదని గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇదే ఇంటి నెంబర్ పై ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించారని ఆయన కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇంటికి హద్దులు వేరుగా ఉన్నాయని, పాత ఇల్లు 1-94 హద్దులు వేరు అని ఆయన వివరించారు.పాత ఇంటి హద్దులు,నూతనంగా నిర్మించిన ఇంటి హద్దులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని ఆయన తెలిపారు. పాత ఇంటి హద్దులకు ఉత్తరం వైపు గొడుగుల పోచయ్య ఖాళీ స్థలం, దక్షిణం వైపు సిసి రోడ్డు, పడమర వైపు భీముని శంకరయ్య ఇల్లు, తూర్పు వైపు సిసి రోడ్డు ఉండగా కొత్త ఇంటి హద్దులుగా తూర్పు వైపు తాళ్ల గోపాల్ ఖాళీ స్థలం,పడమర వైపు లింగాలపల్లి రాజేశ్వరరావు ఇల్లు, ఉత్తరం వైపు పేరాల విమల కాలి స్థలం, దక్షిణం వైపు గ్రామపంచాయతీ సిసి రోడ్ గా తప్పుగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ చేయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. సాక్షాలతో సహా ఈ విషయమై ఫిర్యాదు చేయగా మంథని డిఎల్ పి ఓఈనెల 2న పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వాంగ్మూలం సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ప్రత్యేకమైనదిగా భావించి జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించనున్నట్లు డిఎల్ పిఓ తెలిపారు. ఈ విషయమై ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇంటిని విచారణ జరిపి తొలగించాలని,ఈ భూమిపై ఎలాంటి హక్కులు లేకున్నా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు చేపట్టి వారిని విధుల నుండి తొలగించాలని కలెక్టర్ కు తెలియజేశారు.

# ఆర్టీసీలో సమ్మె తాత్కాలిక వాయిదా

- ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్



**పెద్దపల్లి జిల్లా మే 06:-** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏడవ తారీఖు నుండి జరుపతలపెట్టిన ఆర్టీసీ కార్మికుల సమ్మెతాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ స్పష్టం చేశారు కడారి సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ జేఏసి నాయకులతో గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలం కావడం వల్ల ఆర్టీసీ కార్మికులుఎదుర్కొంటున్న సమస్యల అవగాహనకు ముగ్గురు ఐఏఎస్ అధికారులతో త్రిసభ్య కమిటీ ఐఏఎస్ త్రిసభ్య కమిటీలో 1. నవీన్ మిత్తల్ 2.లోకేష్ కుమార్ 3. కృష్ణ భాస్కర్ లతో 3 సభ్య కమిటీ ఏర్పాటు చేసి వారంలోగా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం జీవో జారీ చేసింది అని అన్నారు.ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రత,ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం,ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ,ఆర్టీసీ కార్మికుల కారుణ్య నియామకాలు ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇచ్చేలా చర్యలు ఆర్టీసీ పరిరక్షణ తదితర సమస్యల పట్ల ఒక నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి వారంలో ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిన దరిమిలా రేపు ఏడవ తారీకు నుండి ఆర్టీసీలో జరుప తలపెట్టిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు కడారి సునీల్ స్పష్టం చేశారు. ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏడవ తారీఖు నుండి జరుపతలపెట్టిన ఆర్టీసీ కార్మికుల సమ్మెతాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ స్పష్టం చేశారు కడారి సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ జేఏసి నాయకులతో గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు జరిపిన చర్చలు సఫలం కావడం వల్ల ఆర్టీసీ కార్మికులుఎదుర్కొంటున్న సమస్యల అవగాహనకు ముగ్గురు ఐఏఎస్ అధికారులతో త్రిసభ్య కమిటీ ఐఏఎస్ త్రిసభ్య కమిటీలో 1. నవీన్ మిత్తల్ 2.లోకేష్ కుమార్ 3. కృష్ణ భాస్కర్ లతో 3 సభ్య కమిటీ ఏర్పాటు చేసి వారంలోగా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం జీవో జారీ చేసింది అని అన్నారు.ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రత,ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం,ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ,ఆర్టీసీ కార్మికుల కారుణ్య నియామకాలు ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇచ్చేలా చర్యలు ఆర్టీసీ పరిరక్షణ తదితర సమస్యల పట్ల ఒక నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి వారంలో ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిన దరిమిలా రేపు ఏడవ తారీకు నుండి ఆర్టీసీలో జరుప తలపెట్టిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు కడారి సునీల్ స్పష్టం చేశారు.

# కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో బిసి మేలు కోలుపు రథ యాత్ర

- "మేమెంతో మాకంత వాటా" సాధించేవరకు పోరాటం కొనసాగిస్తాం
- జిల్లా కేంద్రంలో, వాంకిడిలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను ఏర్పాటు చేయాలి
- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ వెల్లడి



**కొమరం భీం జిల్లా: మే 06:-** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీ మేలు కోలుపు రథ యాత్ర ఈ రోజు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నది, జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా నినాదంతో బీసీ మేల్కొపు రథ యాత్ర కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నది, స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాటం చేసి యుక్త వయసు నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి పోరాటంలో మార్గదర్శకంగా నిలిచిన తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ గడ్డబిడ్డ కావడం ఇక్కడి ప్రజల అదృష్టమని తెలంగాణ ప్రజల స్ఫూర్తి ప్రదాతయైన వారి విగ్రహాలను, స్మారక చిహ్నాన్ని కొమురం భీమ్ ఆసిఫా జిల్లా కేంద్రంలో, వారి స్వగ్రామం వాంకిడిలో రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ యాత్రకు స్థానిక బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డా. రమేష్, బీసీ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కోట వెంకన్న, యువజన సంఘం అధ్యక్షులు ప్రణయ్, కొక్కిరాల సాయి తదితరులు స్వాగతం పలుకగా ప్రణయ్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా డా. రమేష్, కోట వెంకన్న మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు, ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసభట్టు మధుసూదన్ రాజు, రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణరావు, గజవెల్లి మనోహర్, నామాని అర్జున్, బీసీ సంఘం నాయకులు పురుషోత్తం భాలేష్,నాగోష్ శంకర్, వెంకన్న, బొట్టుపల్లి సాయికృష్ణ, ఆవిడపు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చుంచు నర్సయ్య మృతి పార్టీకి తీరని లోటు

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్



**యాదాద్రి మే 06:-** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చుంచు నర్సయ్య అనారోగ్య కారణంగా మరణించారు. వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ కొరటికల్ తాజామాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్లు పరామర్శించి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోర బిక్షపతి, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు యాస ఇంద్రారెడ్డి, మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, బీఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, మాజీ సర్పంచ్ కోడిమాల యాదగిరి గౌడ్, సెక్రెటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, బీఆరెస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,కోరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి, బీఆరెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దారం ఆంజనేయులు గుప్తా, మాజీ సర్పంచ్ పెండం పురుషోత్తం, నాయకులు ఎరుకల రాములు గౌడ్, మహేశ్వరం మధుసుధన్, నరకుడు బిందెల అంజయ్య, పల్సం నర్సయ్య, తాజామాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,బోడ చంద్రమౌళి, జోగు స్వామి, మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి గోపాల్, చుంచు నర్సయ్య,నరుకుబిందెల అబ్బులు,వాకిటి సత్తిరెడ్డి, ఊదరి నర్సింగరావు, కుమ్మరకుంట్ల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

● జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప మే 06:–** జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా కూడా అంతరాయం జరగకుండా నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత విద్యుత్ శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఏపీఎస్పీడిసిఎల్ ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అందులో ఏపీఎస్పీడిసిఎల్ కడప జిల్లా పరిధిలో పునర్వ్యవస్థీకరించిన విద్యుత్ పంపిణీ రంగ పథకం మార్గ దర్శకాలకు అనుగుణంగా – జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాలు – అభివృద్ధి, అనుబంధ శాఖల సమన్వయం తదితర ప్రధానాంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకుని రానున్న రెండు నెలలు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఎలాంటి కొరత రాకుండా ప్రత్యేక, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా కడప నగరంతో పాటు అన్ని మున్సిపాలిటీల్లో గృహ, వాణిజ్య, పారిశ్రామిక అవసరాలకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే, ఏవైనా అవసరం అయితే ప్రతిపాదనలను అందజేసి.. త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. ఈ వేసవిలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగు, సాగునీటి అవసరాలకు సరిపడా విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. సంప్రదాయ ఇంధన వనరులు సద్వినియోగం చేసుకుంటూ.. విద్యు ను అదా చేయలన్నారు. రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (RDSS) గురించి మాట్లాడుతూ.. ఈ స్కీమ్ విద్యుత్ పంపిణీ రంగ వ్యవస్థ యొక్క ఆర్థిక మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి భారత ప్రభుత్వంచే అమలు చేయబడిన బృహత్తర కార్యక్రమం అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో నాణ్యత మరియు విశ్వసనీయతను పెంచే లక్ష్యంతో ఎపి సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారు ఆర్డిఎస్ఎస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అంతేకాకుండా మౌలిక సదుపాయాలు – ఆధునీకరణ విషయంలో.. ఏపీఎస్పీడిసిఎల్ పరిధిలో ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం, వ్యవసాయ ఫీడర్ల విభజన, 24 గంటలు విద్యుత్ సరఫరా అందించడంపై దృష్టి సారిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు 3 దశల విద్యుత్ సరఫరా, పాత ట్రాన్స్‌ఫార్మర్‌లను మార్చడం, కొత్త సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేయడంతో సహా ఓవర్‌లోడెడ్ 33 కెవి , 11 కెవి ఫీడర్‌ల విభజన ప్రక్రియను నిర్వహిస్తోందన్నారు. ఆర్డిఎస్ఎస్ అనేది సంస్కరణ ఆధారిత ఫలితాల లింక్డ్ పథకం అన్నారు. నిరంతరాయంగా, నాణ్యమైన, నమ్మదగిన మరియు సరసమైన విద్యుత్ సరఫరాను అందించడానికి 2021 జూలై 20వ తేదీన ఈ పథకం ప్రారంభించబడిందన్నారు. 5 సంవత్సరాల వ్యవధి కలిగిన ఈ పథకం (2026 వరకు నిర్వహణలో ఉంటుందన్నారు. దేశ వ్యాప్తంగా ఈ పథకం మొత్తం విలువ రూ. 3,03,758 కోట్లు అన్నారు. మన రాష్ట్రంలో ఏపీఎస్పీడిసిఎల్ కు రూ. 5160.64 కోట్లు కేటాయించగా రూ. 3096.38 కోట్లు విడుదల చేయడమైనదన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లాకు సంబంధించి రూ. 465.03 కోట్లు కేటాయించగా, రూ. 279.03 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. అలాగే.. స్మార్ట్ మీటర్ల ఇన్ స్టాలేషన్ కు గాను రూ.184.12 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. కమలాపురం నియోజకవర్గంలో – రైతులకు వ్యవసాయ అవసరాలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో, ఇండ్లపైన – హైటెన్షన్ – 11 kv -&- 240 వోల్టుల విత్యుత్ లైన్ల తొలగింపునకు విద్యుత్ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా.. వ్యవసాయ అవసరాలకు విద్యుత్ పరికరాలు గానీ, మౌలిక సదుపాయాలు గానీ, విద్యుత్ సరఫరాను లాభాపేక్ష లేకుండా చేపట్టాలన్నారు. రైతుల నుండి విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి అదనపు వసూళ్లకు పాల్పడకూడదని హెచ్చరించారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి అధికారి – రైతులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక అవసరాలకు, ఇరిగేషన్ అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి.. విద్యుత్ ఆదాకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ రమణ, ఏఈ లు, డీఈలు, జేఈలు అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లు విమానాశ్రయంలో పైలట్ ట్రైనింగ్ అకాడమి

● నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల మే 06:** నంద్యాల జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయంలో పైలట్ ట్రైనింగ్ అకాడమికి నిధులు మంజూరు అయినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. మంగళవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మౌలిక సదుపాయాలు, పెట్టుబడి విభాగం APADCL– ఆధ్వర్యంలో ఓర్వకల్లు విమానాశ్రయంలో ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (FTO)కి కనెక్ట్ చేసే టాక్సీవేని అందించడం కోసం రూ. 2.27 కోట్లు మంజూరు చేసి పరిపాలనా అనుమతి ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. తాను విన్నవించడంతో కేంద్ర విమానాయశాఖ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్వెస్ట్‌మెంట్ నిధుల నుంచి కేంద్ర పౌర విమానాశ్రయం మంత్రి కె. రామ్మోహన్ నాయుడు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు విడుదల చేశారని ఆమె చెప్పారు. ఓర్వకల్లు విమానాశ్రయంలో ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (FTO) ఏర్పాటు కోసం APADCL 26.07.2024న M/s ఓరియంట్ ఫ్లైట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు MD, APADCL పేర్కొన్నారని, ఈ ఒప్పందం షరతుల ప్రకారం ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (FTO) 12 నెలల్లో (1.6.25.07.2025) అమలు చేయబడుతుందని. సంతకం చేసిన ఒప్పందం ప్రకారం APADCL రన్‌వే నుండి హంగర్ వరకు టాక్సీవేను అందించాలి (ఒప్పందం నిబంధన 2.41m)వీణ, APADCL ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని, ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ యొక్క ట్యాక్సీవే కోసం హెడ్ ఈడ్ ఆఫ్ అకౌంట్ 5053-02-190-11-28 531 కింద అడ్మినిస్ట్రేటివ్ 19530531f రూ.27 కోట్లను అందించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారని, దీనికి అధికార APDC బాధ్యత వహిస్తుందని, అమలు చేయాల్సిన పనులకు అవసరమైన ఆర్థిక వనరులను సమీకరించనున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనను నిశితంగా పరిశీలించిన తర్వాత, కేంద్ర ప్రభుత్వం కర్నూలు విమానాశ్రయంలోని విమాన శిక్షణా సంస్థ (FTO), టాక్సీవే కోసం హెడ్ ఆఫ్ అకౌంట్ 5053-02-190-11-28-530-531 కింద రూ.2.27 కోట్ల మొత్తానికి పరిపాలనా అనుమతి ఇచ్చిందని, ఓరియంట్ ఫ్లైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ కర్నూలు విమానాశ్రయం లో ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (FTO)ను స్థాపించిందని, ఫ్లయింగ్ స్కూల్ హ్యాంగర్ కు రూ. 2.27 కోట్లతో ట్యాక్సీవే నిర్మాణం చేయాలని ఎంపీ శబరి అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్, AP ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, వారి అంతర్గత వనరుల నుండి అవసరమైన ఆర్థిక వనరులను సక్రమంగా సమీకరించుకుని, తదనుగుణంగా అవసరమైన చర్య తీసుకుంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

# ఎంఎస్ఎంఈ పార్క్‌ల ఏర్పాటుకు స్థలాలు గుర్తించండి



● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల మే 06:** జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆర్డీఓలు, తహాశీల్దార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇంటిగ్రేటెడ్ రూరల్ ఎనర్జీ ప్రోగ్రాంలో భాగంగా ప్రభుత్వ భూముల స్థలసేకరణపై ఆర్డీఓలు, తహాశీల్దార్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల, ఆత్మకూర్, డోన్ ఆర్డీఓలు విశ్వనాథ్, నాగజ్యోతి, నరసిం హులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటు కోసం ప్రభుత్వ భూముల స్థల సేకరణ చేపట్టాలని ఆర్డీఓలను, తహాశీల్దార్లను ఆదేశించారు. పాణ్యం, సుగాలిమెట్ట ప్రాంతాలలో 50 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, డోన్ మండలం ఉంగరాలగుట్ట ప్రాంతంలో కూడా 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉందని సంబంధిత ప్రాంతాలలో ఎంఎస్ఎంఈ పార్క్ల ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాల పై ఎపిఐఐసి జోనల్ మేనేజర్ తో కలిసి పరిశీలించాలని నంద్యాల, డోన్ ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ఆత్మకూరు మండలంలో కూడా ప్రభుత్వ భూములు 2.5 ఎకరాల మేర ఉంటే పరిశీలించాలని ఆత్మకూరు ఆర్డీఓను ఆదేశించారు. రిలయన్స్ కంప్రెస్సెడ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలో 5 వేల ఎకరాలను గుర్తించి నివేదికలు ఇవ్వగా అందులో 765 ఎకరాల్లో ఏర్పాటు చేయడానికి రిలయన్స్ సంస్థ నుండి అంగీకారం రావడం జరిగిందన్నారు. అందులో గడివేములలో 300 ఎకరాలు, చాగలమర్రిలో 105 ఎకరాలు, రుద్రవరంలో 190 ఎకరాలు, ఆళ్లగడ్డలో 170 ఎకరాలు ఉన్నాయని, సదరు భూముల్లో ఎలాంటి ఆక్రమణలు వున్నా క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. పిఎం కుసుమ్ సంబంధించి పాణ్యం, నంద్యాల, గోస్పాడు, జూపాడుబంగ్లా, భానుముక్కల, ప్యాపిలి మండలాల్లో 10 ఎకరాల మేరకు ప్రభుత్వ భూములు పరిశీలించి సబ్ స్టేషన్ల ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

## చెన్నరాజుపూడి ఫీల్డ్ అసిస్టెంట్ సుంకేసుల హుస్సేన్‌కు కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి ద్వారా నియామకం

**ఓబులవారిపల్లి మే 06:–** ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపూరు ఫీల్డ్ అసిస్టెంట్ గా నూతనంగా సుంకేసుల విషయాలను నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి చేతుల మీదుగా నూతనంగా ఫీల్డ్ అసిస్టెంట్ బాధ్యతలు చేపట్టేందుకు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు రాయలసీమ జనసేన పార్టీ కన్వీనర్ జోగినేని మనీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ స్థానంలో నూతనంగా హుస్సేన్ ను నియమించినట్లు వారు తెలిపారు ఇదే కాకుండా కోటను ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా చొరవ చూపుతున్నామన్నారు సీఎం సహాయనిధి ద్వారా లక్షలాది రూపాయలు ఐదు మండలాలకు సంబంధించిన నిరుపేదలకు ఆసుపత్రిలో శిక్షిత పొంది ఖర్చు చేసుకున్నవారు దరఖాస్తులు చేసుకున్న వారికి పార్టీలకతీతంగా అర్హత పొందిన ప్రతి ఒక్కరికి సీఎం సహాయ నిధి అందించడం కూటమి ప్రభుత్వ గొప్పతనం అన్నారు. కోటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజలకి అందుబాటులో ప్రభుత్వ హాస్పిటల్‌లో వైద్య సేవలు

● మండల వైద్యాధికారి ఎన్. సందీప్

**మహాముత్తారం మే 06:** మహాముత్తారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని మండల వైద్య అధికారి ఎన్. సందీప్ తెలిపారు. పాముకాటుకు, తేలు కాటుకు, కుక్క కాటుకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. జ్వరం, జలుబు, దగ్గు, దమ్ము, టీబీ, షుగర్, లో బిపి, హై బీపీ, గ్యాస్ ట్రబుల్ అన్ని రకాల రోగులకు మందులు ఇవ్వబడునన్నారు. అదేవిధంగా అన్ని రకాల టెస్టులు అందుబాటులో ఉందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కూలిన ఇండ్లను సందర్శించిన ప్రజా సేవకుడు మంద జనార్ధన్

**మహాముత్తారం మే 06:** మహాముత్తారం మండలంలోని పోలారం, ఉట్లపెల్లి గ్రామాలలో ఇటీవల కురి సిన అకాల వర్షాలకు కూలిన రేకులను, పెంకుటి ఇండ్లను పో లారం ప్రజా సేవకుడు మంద జనార్ధన్ సందర్శించి ఆ కుటుం బాలను పరామర్శించాడు. , గాలికి కొట్టుకుపోయిన రేకులు, గోడలు పడిపోయినటువంటి పోలారం, ఉట్లపల్లి గ్రామాల ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని జనార్ధన్ వేడుకున్నాడు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలించిన బీహార్ రాష్ట్ర గ్రూప్ -1 అధికారులు




**వనపర్తి: మే 06:** మంగళవారం హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో సీఎం ప్రజావాణి ని సందర్శిం చారు. సీఎం ప్రజావాణి అమలు జరుగుతున్న సమస్యలను పరిశీలించారు. సీఎం ప్రజావాణి గురించి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ వారికి వివరించారు. ప్రజావాణి పని తీరు పట్ల బీహార్ అధికారులు చాలా ఇంప్రెస్ అయ్యారు. బీహార్ రాష్ట్రంలో ఇదే తరహా పద్ధతులు అమలు చేస్తామని వారు పేర్కొన్నారు.

## మద్యం షాపులో చోరీ

**రామన్నపేట మే 06:** చిట్యాల గ్రామానికి చెందినా కోనేటి ఎల్లయ్య తండ్రి రాములు గత సంవత్సరం నుండి రామన్నపేట లో బస్ స్టాండ్ దగ్గర ఉన్న లక్ష్మి వైన్స్ ను నడుపుతున్నాడు. 05 రోజు రాత్రి 10.00 గంటల సమయంలో క్యాస్ కౌంటర్ లో రెండు రోజులుగా అమ్మిన మద్యం డబ్బులను పెట్టి తాళ్ళం వేసి ఇంటికి వెళ్ళిపోగా మరసటి రోజు తేది 06.05.2025 రోజు ఉదయం అందజ 10.00 గంటల సమయం లో వైన్ షాపు ఓపెన్ చేసి చూడగా ఆ మొత్తం అమౌంట్ కనబడ లేదు కౌంటర్ వెనుక వైపు ఉన్న రూం లోకి వెళ్లి చూడగా రూం యొక్క వెంటి లేటర్ ను పగులగొట్టి ఉన్నది ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వైన్ షాపు లోకి వచ్చి క్యాష్ కౌంటర్‌లో ఉన్న డబ్బులను తీసుకోని తీసుకోని వెళ్లి పాయినారు అని పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నా నని ఎస్సై పి. మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపినారు.

# అష్టదిగ్బంధనతో పాక్ ఉక్కిరిబిక్కిరి !



యుద్ధమంటే నేరుగా పోరాటమొక్కటే కాదు...శత్రువును అష్టదిగ్బంధనం చేసి కదలకుండా చేయడం కూడా యుద్ధంలో ఓ భాగమే. పాక్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. అది నిద్రలేని రాత్రులు గడుపుతోంది. ప్రపంచ దేశాలు నమ్మలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. నిజంగానే యుద్ధం జరిగితే దాని పక్కన నిలబడానికి ఒక్కదేశం కూడా రాకపోవచ్చు. ఇప్పటికే అనేక రకాలుగా భారత్ పాక్‌ను ముప్పుతిప్పలు పెడుతోంది. పహల్గామ్ దాడి జరిగి పక్షం రోజులు పూర్తయ్యాయి. ఇంకా ఎప్పుడు దాడి చేస్తారని కొందరు అధికారంలో ఉన్న బిజెపిని నిలదీసే ప్రయత్నంలో ఉన్నారు. ఇలాంటి వారు యుద్ధతంత్రం గురించి తెలుసుకుంటే మంచిది. సామ,భేద, దాన, దండోపాయాలు అన్నవి యుద్ధంలో బాగా వాడే పదాలు. మొదటి మూడు విఫలమైన తరవాతనే నాలుగోది అయిన దండోపాయం చేపట్టాలి. రావణుడు యుద్ధానికి సై అన్న తరుణం లోనూ అతడి పట్టపుమహిషి మండోదరి అడ్డుపడి సామ,భేద,దాన,దండోపాయల గురించి వివరిస్తుంది. రాముడిని మచ్చిక చేసుకుని బతిమాలి, బామాలి, క్షమించమని వేడుకొమ్మని అంటుంది. చేసిన తప్పును సరిదిద్దుకోమని హెచ్చరిస్తుంది. కానీ రావణుడు ఇవన్నీ మరచి యుద్ధంచేసి పారజితుడు అయ్యాడు. పాక్ కూడా ఉగ్రవాదం ఎగదోసే ప్రయత్నం నుంచి బయటపడి, తన ఉనికిని గుర్తించాలి. భారత్ నుంచి విడిద్ద ముక్కనని గుర్తించాలి. అలా జ్ఞానోదయం కావాలి. అప్పుడే పాక్ ప్రపంచదేశాల్లో మనగలుగుతుంది. కానీ అలా చేయలేక ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ తమదేశ ప్రజలను మభ్య పెడుతూ వస్తోంది. ఇప్పుడు పాపం పండింది. ఇంతకాలం ఒక లెక్క..ఇప్పుడో లెక్క. పహల్గామ్ దాడి తరవాత ఇప్పుడు భారత్ విసిరిన ఉచ్చులో పడి గిలగిల కొట్టుకుంటోంది. మోడీ కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సాగుతున్నారు. ఇప్పటికే పాక్ యుద్ధభయంతో సైన్యాన్ని మొహరించింది. ఉగ్రవాద శిబిరాలను ఖాళీ చేయించింది. గగనతలంపై ఆంక్షలు విధిచడంతో పాక్ ముప్పు తిప్పలు పడుతోంది. అసలే పాక్ ఆర్థిక వ్యవస్థ అంతంతమాత్రంగా సాగుతున్న వేళ..పాక్‌ను అష్టదిగ్బంధనం చేయడంతో నానా ఇక్కట్లు పడుతోంది. మరోవైపు సింధుజలాల రాకను అడ్డుకుంది. దీంతో నీటి కోసం తపిస్తున్నారు. అలాగే పివోకెపై దాడి చేస్తారన్న భయంతో అక్కడ బలగాలను మొహరించారు. ఇకపోతే ఐక్యరాజ్యసమితలో కూడా తాజాగా పాక్‌కు చుక్కెదురయ్యింది. అంతర్జాతీయంగా కూడా భారత్ బలమైన మద్దతును కూడా గట్టింది. ఇవన్నీ కూడా పాక్‌ను దెబ్బతీస్తున్న ఘటనలుగానే చూడాలి. యుద్ధంలో ఇదొక భాగంగా చూడాలి. ఇలా చేయడం వల్ల అసలు యుద్ధంలో పాక్ అడుగు వేయలేని దుస్థితికి చేరుకుంది. పహల్గాంలో ఉగ్రదాడి ప్రతి భారతీయుని హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా,ఏ భాష మాట్లాడేవారైనా ఆ ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు. ప్రతి భారతీయుని రక్తం మరిగిపోతోంది. పాక్‌ను తుదముట్టించా లని ప్రతి ఒక్క భారతీయముడు కోరుకుంటున్నాడు. నిజానికి 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. పాఠశాలలు, కళాశాలలు కళకళలాడుతున్నాయి. విద్యావాతావరణం మళ్లీ చిగురించింది. నిర్మాణ రంగ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యకలాపలు గతంలో ఎప్పుడూ లేని విధంగా వేగం పుంజుకున్నాయి. ప్రజాస్వామ్యం అక్కడ వికిసిస్తోంది. యువత స్వయం ఉపాధితో మళ్లీ శక్తిమంత మవుతోంది. పర్యాటకులు వెల్లువెత్తుతున్నారు. ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరుగు తున్నాయి. యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించడం జరుగుతోంది. అయితే పహల్గామ్ ఉగ్రవాద దాడితో పర్యాటకుల వెల్లువ నిలిచిపోయింది. సామాన్య కశ్మీరీల ప్రయోజనాలకు తీవ్ర భంగం వాటిల్లింది. పహల్గాంలో ఉగ్రవాద దాడి చోటుచేసుకున్న వెనువెంటనే ఆసేతు హిమాచలం అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి చర్య చేపట్టినా తాము సంపూర్ణంగా మద్దతునిస్తామని రాజకీయ పక్షాలు స్పష్టంగా ప్రకటించాయి. ఉగ్రదాడి ఘటన జరిగినప్పుడు సౌదీ అరేబియాలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక పర్యటనను మధ్యలోనే ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చారు. ఉగ్రదాడికి ఇంతకింత మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌ను కఠినంగా హెచ్చరించారు. ఈ క్రమంలో తీసుకున్న చర్యల వల్లనే ఇప్పుడు పాక్ ఏకాకి అయ్యింది. దానికి ఇప్పుడు చైనా కూడా బహిరంగంగా మద్దతు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. అందుకే పహల్గాం ఘటనపై తక్షణమే ప్రతీకార చర్యలు చేపట్టాలనే డిమాండ్లు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మెరుపుదాడులకు పాల్పడే విమానాలను పాక్ సైనిక దళాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటాయని సైనిక నిపుణులు గట్టిగానే చెబుతున్నారు. అటువంటి దాడుల ఫలితాలు ఆశించినవిగా ఉండకపోవచ్చని కూడా నిపుణులు అంటున్నారు. భారత్ సైనిక పాటవ ఆధిక్యత దృష్ట్యా సర్జికల్ స్ట్రయిక్స్ కన్నా ఇతరత్రా ప్రత్యామ్నాయాలు ఉన్నాయని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈసారి దెబ్బకొడితే మళ్లీ పాక్ కోలుకోకుండా చేయాల్సి ఉంది. ఎందుకంటే గతంలో నెహ్రూ, ఇందిరల హయాంలో చేసిన తప్పుల వల్ల పివోకె అలాగే ఉండిపోయింది. పాక్ జుట్టు మన చేతిలో చిక్కినా వదిలి పెట్టాం. ఇలాంటి అనుభవాలన్నీ ఇప్పుడు మోడీ ప్రభుత్వం తప్పకుండా గణిస్తోంది. అందుకే సామ,భేద, దాన, దండోపాయాలపై కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. అమెరికా, రష్యాలు సైతం మద్దతుగా ఉన్నాయి. గల్ఫ్ దేశాలు కూడా పాక్‌ను నమ్మేస్థితిలో లేవు. పహల్గాం దాడులకు ప్రతీకారంగా ఎప్పుడు ఎలా ఎలాంటి చర్య తీసుకోవాలనే విషయమై సైనిక దళాలకు ప్రధానమంత్రి సంపూర్ణ స్వేచ్ఛనిచ్చినట్టు ప్రకటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునేది ప్రధానమంత్రి మాత్రమే. ఆ నిర్ణయాలను అమలుపరిచేది సైనిక దళాలు. పహల్గాంపై భారత్ ప్రతిస్పందన.. కశ్మీర్‌లో అల్లకల్లోలం సృష్టిస్తున్న శత్రు వర్గాలను అణచి వేయడం వంటివన్నీ ఇప్పుడు అమలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనకా యుద్ధ తంత్రం దాగివుంది. అందుకే ప్రతి చర్యా పాక్‌ను కట్టడి చేసేలా ఉంటున్నాయి. భయంతో చస్తున్న పాక్ నేతలు అనవసర ప్రేలాపనలు పేలుతున్నారు. ఇదంతా అక్కడి ప్రజలకు కూడా తెలుసు. అందుకే అక్కడి పాలకులపై వ్యతిరేకత వస్తోంది తప్ప..భారత్‌పై పాక్ ప్రజల్ల ద్వేషం కానరావడం లేదు. ఉగ్రవాదాన్ని ఎగదోసే విధానం సరికాదని, పాక్ ప్రశాంతంగా ఉండాలి వారుకోరుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు యుద్ధనీతిలో భాగంగా అనుసరిస్తున్నవిగా గుర్తించాలి. అలాగే మరిన్ని కఠిన చర్యలకు కూడా భారత్ సిద్ధంగానే ఉందని కూడా గుర్తించాలి.



# సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులు వెల్లడి

**- అత్యంత ధనవంతుడిగా ముందున్న జస్టిస్ విశ్వనాథన్**

**న్యూఢిల్లీ,మే6:** సుప్రీం కోర్టు న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఈ మేరకు వెబ్‌సైట్‌లో తమ ఆస్తుల వివరాలను పొందుపరిచారు. రాజకీయనాయకులు ముఖ్యంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు చేయలేని పనిని వారు చేసి ఆదర్శంగా నిలిచారు. ఏప్రిల్ 1న జరిగిన సుప్రీంకోర్టు జడ్జెస్ ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఆస్తుల వివరాలు వెల్లడించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. సుప్రీం కోర్టులో మొత్తం 33 మంది న్యాయమూర్తులకు గాను 21 మంది జడ్జిలు తమ ఆస్తుల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ క్రమంలో న్యాయమూర్తుల్లో అత్యంత ధనిక న్యాయమూర్తి జస్టిస్ కె.వి విశ్వనాథన్ అని లెక్కలు చెబుతున్నాయి. ఆయన తన ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఇంతకీ జస్టిస్ కెవి విశ్వనాథన్ ఆస్తులు ఎంత.. అలాగే మిగిలిన జస్టిస్‌ల ఆస్తుల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ కె వి విశ్వనాథన్ సూపర్ రిచ్ అని తేలింది. సుదీర్ఘ కాలం న్యాయవాదిగా పనిచేసి అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ విశ్వనాథన్ నియమితులయ్యారు. రూ.120 కోట్ల రూపాయలు పెట్టు-బడులు పెట్టడంతో పాటు గత పది ఏళ్లుగా రూ.91 కోట్ల రూపాయలు ఆదాయపన్ను చెల్లించారు జస్టిస్. సుప్రీంకోర్టులోని మొత్తం 33 మంది న్యాయమూర్తుల్లో నిన్న (సోమవారం) అర్ధరాత్రికి సుప్రీంకోర్టు వెబ్‌సైట్స్‌లో 21 మంది న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాల వెల్లడించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ కన్నాకు బ్యాంక్ అకౌంట్లో రూ.55.75 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్స్ , పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో రూ. 1.06 కోట్లు- ఉన్నాయి. సౌత్ ఢిల్లీలో టూ బెడ్ రూమ్ డీడీఏ ఫ్లాట్‌తో పాటు- కామన్వెల్త్ గేమ్స్ విలేజ్‌లో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్ సంజీవ్ కన్నాకు ఉంది. కూతురితో కలిసి మరో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్లో 56శాతం వాటాదారుడుగా సంజీవ్ కన్నా ఉన్నారు.తదుపరి సీజేఐ కానున్న జస్టిస్ గవాయ్‌కు బ్యాంక్ అకౌంట్లో రూ.19.63 లక్షలు, పీపీఎఫ్ అకౌంట్‌లో రూ.6.59 లక్షలు ఉన్నాయి. జస్టిస్ గవాయ్‌కు అమరావతి నాగపూర్‌లో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు కూడా ఉన్నాయి. మహారాష్ట్రలోని అమరావతిలో వారసత్వంగా వచ్చిన ఇల్లుతో పాటు- ముంబై, ఢిల్లీలో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. అలాగే జస్టిస్ ఓకాకు పీపీఎఫ్‌లో రూ.92.35 లక్షలు, ఫిక్స్ డిపాజిట్ల రూపంలో రూ.21.76 లక్షలు ఉన్నాయి. జస్టిస్ ఓకాకు మారుతి బలేనో కారు ఉండగా దానిపై రూ.5.1 లక్షల రుణం ఉంది.

# మనసుకవి ఆచార్య ఆత్రేయ

**- నేడు జయంతి సందర్భంగా నివాళి**

**విజయవాడ,మే6:** ఆచార్య ఆత్రేయ తెలుగు వారికి సుపరిచతమైన సినీ కవి. ఆయన ఎన్నో అందమైన పాటలను, విరహగీతాలను రచించి మెప్పుపొందారు. ఆత్రేయుడు అంటే చంద్రుడు అని కూడా అర్థం. మబ్బుల చాటున చందమామ దోబూచులాడినట్లు ఆత్రేయ రాసిన కొన్ని సినిమా పాటల వెనుక ఆయన ఆంతర్యాన్ని, అనుభవాన్ని, అన్వేషణలు కలబోసి ఉంటాయి. సినిమా పాటల్లో తేలికైన పదాలతో ఎంత బరువైన భావాలనైనా పలికించిన ఆత్రేయను సినీ వేమన అనొచ్చు. అలాగే జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాను చవిచూసిన ఆత్రేయను 'అపర శ్రీనాథుడు' అని కూడా అనొచ్చు. ఆత్రేయ తనకు ఎదురైన అనుభవాలను పాటల్లో పొదిగి, తన గుండె బరువును దించుకున్నట్లుగా కూడా కొందరు పెద్దలుచెబుతారు. మనసుకవిగా ముద్ర వేసుకున్న ఆచార్య ఆత్రేయ పూర్తి పేరు 'కిళాంబి వేంకట నరసింహాచార్యులు'. పేరులో ఆచార్యని, గోత్రంలోని ఆత్రేయను తీసుకొని 'ఆచార్య ఆత్రేయ' అని పెట్టుకున్నారాయన. 1921 మే 7, నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట మండలం, మంగళంపాడు గ్రామంలో సీతమ్మ, కృష్ణమాచార్యులకు జన్మించారు. భక్తిరస ప్రధానంగానూ ఆత్రేయ కలం అద్భుతాలు సృష్టించింది. శేషశైలావాస శ్రీవెంకటేశా అంటూ ఆయన శ్రీనివాసుడికి జోలపాడిన విధం మరిచిపోలేనిది. శ్రీ వెంకటేశ్వర మహత్యం చిత్రంలోని ఈ పాట అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ.. విన్న వెంటనే శ్రీవారి చెంతకు పట్టుకెళ్లిపోతుంది. మనసు గతి ఇంతే మనిషి బతుకు ఇంతే మనసున్న మనిషికీ సుఖము లేదంతే అంటూ ఆయన కలం నుంచి ఎన్నో ఆణిముత్యాలు జాలువారాయి. తక్కువ మాటలతో ఎక్కువ భావాలను పలికించడంలో ఆత్రేయ దిట్ట. ఆయన పాటలు తెలుగు సినిమాను కొత్త పుంతలు తొక్కించాయి. ప్రేక్షకుడ్ని సినిమాలో మమేకమయ్యేలా చేయడంలో ఆయనకాయనే సాటి.1989, సెప్టంబర్ 13.. ఎందరో సినీ అభిమానులను విషాదంలో ముంచుతూ ఈ లోకాన్ని విడిచివెళ్లారు ఆత్రేయ. మనసుతో ఆయన పలికించిన భావాలకు ఆచార్యత్వం వహించారు. కనుకనే ఆచార్య ఆత్రేయ అయ్యారు. ఆయన కలం మూగపోయినా పాటలు ఆగవు. ఆ పాటలు ఆగినా అందులోని రాగాలకు అంతం లేదు. వాటిలో పలికించిన భావాలకు మరణం లేదు. ఆత్రేయ ఆగని మనోభావాల ఉధృతికి చెరగని ముద్రలాంటి వారు. ఇందులో అనుమానం లేదు.

# అందాల పోటీలపై విమర్శలు

**• కొట్టి పారేసిన మంత్రి జూపల్లి**

**హైదరాబాద్,మే6:** హైదరాబాద్ వేదికగా అందాల పోటీలకు రంగం సిద్ధం అయ్యింది. ప్రపంచంలో ఉన్న సుందరీమణులు అంతా హైదరాబాద్ చేరుకుంటున్నారు. తెలంగాణ ఖ్యాతిని విస్తృత పరిచేందుకు ఈ అవకాశాన్ని ప్రభుత్వం బాగాను ఉపయోగించుకుంటోంది. నిజానికి ఇదొక మార్కెట్. ఇక్కడ అతివల అందాన్ని ప్రదర్శించడమన్నది ఒక కళగానేచూడాలి. దీనిపై కొందరు విమర్శలు చేస్తున్నా, తెలంగాణకు మాత్రం ప్రయోజనకారిగానే ఉంటుందని భావించాలి. ఓ పక్క వడ్లు అమ్మేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. సిఎం రేవంత్ మాత్రం అందాల పోటీలపై దృష్టి పెట్టారని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఇకపోతే అందాల పోటీలు అతివలను కించపరిచే వని, వారిని తక్కువ చేసి చూపేవిగా ఉంటాయని సిపిఐ నేత నారాయణ అభిప్రాయపడ్డారు. ఇది కూడా నిజం కాదు. ఈ పోటీల వల్ల తెలంగాణ టూరిజం వెలుగులోకి వస్తుంది. మన వస్తువులకు ప్రపంచ మార్కెట్‌లో విలువ పెరుగుతుంది. మరో రకంగా వ్యాపార కార్యకలాపాలు ఊపందుకుంటాయి. అదనంగా మన ఖజానాకు ఆదాయం కూడా వస్తుందనడంలో సందేహం లేదు. టూరిజం ప్రమోషన్, పెట్టుబడుల ఆకర్షణ కోసమే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ పర్యాటకాన్ని ప్రపంచానికి చూపిస్తామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు రాజకీయ కోణంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలు ఏ కోణంలో చూస్తే అలా కనిపిస్తాయని.. ఈ



ఈవెంట్‌కు వందల కోట్లు ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.5 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే రూ.5 కోట్లు- కూడా తిరిగి ప్రభుత్వానికి వస్తాయని తెలిపారు.అలాగే తాము ఫార్ములా ఈ రేసును కూడా తప్పు పట్టలేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి చేసిన కోట్ల రూపాయల చెల్లింపులను తప్పు పట్టామని స్పష్టం చేశారు. మమ్మల్ని విమర్శించడమే బీఆర్‌ఎస్ పని అంటూ మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావుకు రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. బీఆర్‌ఎస్ పదేళ్లలో పంటలు ఎండినా రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చారా అని ప్రశ్నించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తాము పరిహారం ఇచ్చామని వెల్లడించారు. బీఆర్‌ఎస్ హయాంలో తరుగు పేరిట రైతులను దళారులు దోచుకున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ చేసే విమర్శల్లో పసలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# సన్ రైజర్స్ కథ కంచికి..




**- టైటిల్ గెలవాలనే కలపై వరుణుడు నీళ్లు**

సన్‌రైజర్స్ హైదరాబాద్ పాలిట వర్షం విలన్‌గా మారిందిటీ టైటిల్ గెలవాలనే కలపై వరుణుడు నీళ్లు చల్లేశాడు. సోమవారం వర్షం కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు అయింది. ఈ మ్యాచ్‌లో, హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. బ్యాటింగుకు దిగిన ఢిల్లీ జట్టు కేవలం 133 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఢిల్లీ ఇన్నింగ్స్ పూర్తయిన వెంటనే మ్యాచ్ సమయంలో వర్షం పడటంతో హైదరాబాద్ జట్టు బ్యాటింగ్ కు దిగలేకపోయింది. దీని తరువాత, మైదానం చాలా చిత్తడిగా ఉండటంతో, అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేయాలని నిర్ణయించుకున్నారు, ఇరు జట్లకు చెరొక పాయింట్ ఇచ్చారు.సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటివరకు ఐపీఎల్‌లో మొత్తం 11 మ్యాచ్‌లు ఆడింది, వాటిలో ఆ జట్టు కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. ప్రస్తుతం, 7 పాయింట్లతో నిలిచింది. అయితే ప్రస్తుత సీజన్‌లో సన్ రైజర్స్ ఆడాల్సిన మ్యాచులు కేవలం మూడు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్‌లు అన్నింటిలో గెలిచినా, సన్ రైజర్స్ కేవలం 13 పాయింట్లకు మాత్రమే చేరుకుంటుంది. అదే సమయంలో, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్ల పట్టికలో 14 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లను కలిగి ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో, సన్ రైజర్స్పాయింట్ల పట్టికలో టాప్-4కి చేరుకోలేదు. దీని కారణంగా, సన్ రైజర్స్ ప్లేఆఫ్ రేసు నుండి అధికారికంగా నిష్క్రమించినట్లే. అలాగే టైటిల్ గెలవాలనే వారి కల చెదిరిపోయింది. వర్షం పడకపోతే, సన్ రైజర్స్ మ్యాచ్ గెలిచి ఉంటే, ప్లేఆఫ్‌లపై వారి ఆశలు చెక్కుచెదరకుండా ఉండేవి, కానీ అది జరగలేదు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రారంభంలోనే వికెట్లు పడ్డాయి. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు చాలా తక్కువ స్కోరుకే ఆలౌట్ అవుతుందని అందరూ భావించారు. ఆ తర్వాత అశుతోష్ శర్మ, ట్రిస్టన్ స్టబ్స్ 82 పరుగుల ఇన్నింగ్స్ ఆడి జట్టు స్కోరును 100 పరుగుల మార్కును దాటించారు. నిర్ణీత 20 ఓవర్లలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 133 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో పాట్ కమ్మిన్స్ నాలుగు ఓవర్లలో 19 పరుగులిచ్చి మూడు ముఖ్యమైన వికెట్లు పడగొట్టాడు. జయదేవ్ ఉనద్కత్, ఇషాన్ మలింగ, హర్షల్ పటేల్ చెరో వికెట్ తీశారు. సన్ రైజర్స్ బౌలర్ల విజృంభణ కారణంగా ఢిల్లీ జట్టు పెద్దగా స్కోరు చేయలేకపోయింది.

# అన్ క్యాప్డ్ ప్లేయర్ రూల్‌పై గావస్కర్ విమర్శలు



గతేడాది ఐపీఎల్ మెగా వేలానికి ముందు తీసుకొచ్చిన అన్ క్యాప్డ్ ప్లేయర్ రూల్ ను దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ విమర్శించాడు. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కోసమే బీసీసీఐ ఈ రూల్ తీసుకొచ్చిందని మండిపడ్డాడు. ఈ రూల్ ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ వరుసగా ఐదేళ్లు ఆడని ప్లేయర్లని అన్ క్యాప్డ్ ప్లేయర్ కేటగిరీలో రిటైన్ చేసుకోవచ్చు. ఇలాంటి ఆటగాళ్లకు గరిష్టంగా రూ.4 కోట్ల వరకు చెల్లించవచ్చు. ముఖ్యంగా ఈ రూల్ ద్వారా చెన్నై జట్టు బాగా లాభపడింది. ధోనీ లాంటి ఆటగాడిని కేవలం రూ.4 కోట్లకే దక్కించుకుంది. అతని కోసమే ఇలాంటి రూల్ ను రూపొందించారా.? అని చాలా విమర్శలు వెల్లువెత్తాయి. అలాగే సందీప్ శర్మను కూడా అన్ క్యాప్డ్ ప్లేయర్ హోదాలోనే ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ రిటైన్ చేసుకుంది. ఇలా 12 మంది ప్లేయర్లను రిటైన్ చేసుకోగా.. ఇందులో అంతర్జాతీయ క్రికెట్ ఆడి లాభపడిన ఐదారుగురు క్రికెటర్లు ఉన్నారు. ఐపీఎల్లో యువ ఆటగాళ్లకు అందించే ప్రైజ్ మనీపై ఆంక్షలు ఉండాల్సిన అవసరముందని గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ వేలంలో అంచనాలకు మించి, కోట్ల రూపాయలకు అమ్ముడు పోయిన ప్లేయర్లు తర్వాత ఆటలో ఘోరంగా విఫలమయ్యారని గుర్తు చేశాడు. ఇలా పెద్దమొత్తంలో వచ్చిన అమౌంట్ ఆటగాళ్ల ఏకాగ్రతను, ఆటపై చిత్తశుద్ధిని దెబ్బతీస్తోందని వ్యాఖ్యానించాడు. ఆటగాళ్లలో ఆడాలన్న కసిని, చంపేస్తుందని పేర్కొన్నాడు. ఏదేమైనా ఐపీఎల్ యాజమాన్యం దీనిపై దృష్టి సారించాలని పేర్కొన్నాడు. ఇక గతేడాది మెగా వేలంలో కోట్లాది రూపాయల ధరతో ఆటగాళ్లపై కనకవర్షం కురిసింది. రూ.27 కోట్లతో రిషభ్ పంత్ ను లక్నో సూపర్ జెయింట్స్ సొంతం చేసుకుంది. 18 ఏళ్ల లీగ్ చరిత్రలో తనే అత్యంత ఖరీదైన ప్లేయర్ కావడం విశేషం. అయితే తనకు పెట్టిన ధరకు అనుగుణంగా పంత్ రాణించలేక పోతున్నాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచ్ ల్లో కేవలం ఒకే ఒక అర్ధ సెంచరీ సాధించాడు. దీని వల్ల ప్లే ఆఫ్ ఎలిమినేషన్ అంచున లక్నో నిలిచింది. ఇక పంత్ మాదిరిగానే అంచానాలకు మించి కనకవర్షం కురిసిన కొంతమంది ఆటగాళ్లు తుస్సుమన్నారు. కనీసం రంజీ మ్యాచ్ లు కూడా ఆడని ఆటగాళ్లపై డబ్బులు కుమ్మరించడంతో, అందులో కొంతమంది ఘోరంగా విఫలమై నిరాశ పరుస్తున్నారు. ఐపీఎల్లో ధన ప్రవాహంతోనే ఇలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయని గావస్కర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. మున్ముందు ఐపీఎల్ యాజమాన్యం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# కెప్టెన్సీ బాధ్యతతో బ్యాటింగ్‌పై ప్రభావం చూపుతుంది

**- అందువల్లే కెప్టెన్సీ వదులుకున్నా: విరాట్ కోహ్లి**



టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రికెట్?లో అనేక రికార్డులు సృష్టించాడు. ఇతర ప్రేయర్లు అసాధ్యం అనుకున్న ఎన్నో ఘనతలు కోహ్లీ సాధించాడు. అయితే బ్యాటర్?గా సూపర్ సక్సెస్ అయిన, విరాట్ కెప్టెన్?గానూ రాణించాడు. గతంలో అటు టీమ్‌ఇండియాతోపాటు, ఇటు డొమెస్టిక్?లో ఆర్సీబీ జట్టును నడిపించాడు. కానీ, కొంతకాలానికే కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అయితే అలా ఎందుకు చేయాల్సి వచ్చిందో విరాట్ తాజాగా వివరించాడు.తొలుత 2021 వరల్డ్‌కప్ తర్వాత టీ20ల కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఓ సంవత్సరం అనంతరం సౌతాఫ్రికాతో ఓటమి తర్వాత టెస్టు కెప్టెన్సీని బాధ్యతల వదులుకున్నాడు. 2021 ఐపీఎల్ టోర్నీ తర్వాత బెంగళూరు జట్టు పగ్గాలు కూడా వదిలేశాడు. విరాట్ ఇలా కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకోవడం అప్పట్లో సంచలనంగా మారింది. అప్పుడు తాను కెప్టెన్సీ ఎందుకు వదులుకున్నాడో తాజాగా విరాట్ క్లారిటీ ఇచ్చాడు.'ఆర్సీబీ బోల్డ్ డైరీస్' పాడ్?కాస్ట్?లో తాజాగా మాట్లాడిన విరాట్ దీనిపై క్లారిటీ ఇచ్చాడు. కెప్టెన్సీ బాధ్యత ఒత్తిడి వల్ల తన బ్యాటింగ్?పై ప్రభావం పడడం వల్లే కెప్టెన్సీ వదులుకున్నట్లు విరాట్ తెలిపాడు. బ్యాటింగ్?లో రాణించడం కోసమే కెప్టెన్సీ నుంచి తప్పుకున్నట్లు చెప్పాడు.'2016- 2019 మధ్యలో నేను తీవ్ర ఒత్తిడికి గురయ్యా. టీమ్‌ఇండియాకు 7- 8ఏళ్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు తొమ్మిది సంవత్సరాలు కెప్టెన్?గా వ్యవహరించాను. నేను ఆడిన ప్రతీ మ్యాచ్‌లో నాపై భారీ అంచనాలు ఉండేవి. ఇది నాలో ఒత్తిడికి తీసుకొచ్చింది. ఈ బాధ్యతలు పక్కన పెట్టేసి, హ్యాపీగా క్రికెట్ ఆడాలనుకున్నా. అందుకే నేను కెప్టెన్సీ బాధ్యతలు వదులుకున్నా. ఇప్పుడు నిజంగా స్వేచ్ఛగా ఆడుతున్నా. ఈ సీజన్‌లోనూ నిలకడగా పరుగులు సాధిస్తున్నా' అని విరాట్ పేర్కొన్నాడు.కాగా, ప్రస్తుత ఐపీఎల్ సీజన్?లో విరాట్ అదరగొడుతున్నాడు. ఇప్పటివరకు 11 మ్యాచ్?ల్లో 63.13 యావరేజ్?తో 505 పరుగులు చేసి టాప్?లో కొనసాగుతున్నాడు. ఇందులో 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ సైతం విరాట్ దగ్గరే ఉంది.

# కోహ్లీ ఓ పెద్ద జోకర్..

**- అతని ఫ్యాన్స్ అతని కంటే పెద్ద జోకర్లు**

**- సింగర్ రాహుల్ వైద్య సంచలన వ్యాఖ్యలు**

టీమిండియా స్టార్ బ్యాటర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీపై బాలీవుడ్ సింగర్ రాహుల్ వైద్య సంచలన వ్యాఖ్యలు చేశాడు. విరాట్ కోహ్లీ ఓ పెద్ద జోకర్ అని, అతని ఫ్యాన్స్ అతని కంటే పెద్ద జోకర్లు అని ఇన్‌స్టా స్టోరీలో పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ తనను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బ్లాక్ చేశాడని చెప్పాడు. ప్రస్తుతం ఈ పోస్ట్‌పై నెట్టింట దుమారం రేగుతోంది. రాహుల్ వైద్యపై ఆర్‌సీబీ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జుగుప్సాకరమైన రీతిలో ట్రోలింగ్ చేస్తున్నారు.ఇటీవల విరాట్ కోహ్లీ ఆట తీరుపై రాహుల్ వైద్య సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించాడు. ముఖ్యంగా కోహ్లీ స్ట్రైక్‌రేట్‌ను ప్రస్తావిస్తూ తన అభిప్రాయాన్ని తెలియజేశాడు. 'ఐపీఎల్ 2025 సీజన్‌లో విరాట్ కోహ్లీ చాలా నెమ్మదిగా ఆడుతున్నాడు. టీ20 ఫార్మాట్‌కు తగ్గట్లు వేగంగా పరుగులు చేయలేకపోతున్నాడు. అతని నెమ్మదైన బ్యాటింగ్ జట్టుకు నష్టం కలిగిస్తుంది. పవర్ ప్లే తర్వాత కోహ్లీ వేగంగా ఆడలేకపోతున్నాడు. దాంతో ఇతర బ్యాటర్లపై ఒత్తిడి పెరుగుతుంది.ఇది జట్టు విజయావకాశాలను దెబ్బతీస్తుంది. కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లు విశ్రాంతి తీసుకొని యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలి. జట్టులో కుర్రాళ్లకు అవకాశమిచ్చి ప్రోత్సహించాలి.'అని రాహుల్ వైద్య అభిప్రాయపడ్డాడు. వ్యక్తిగతంగా కోహ్లీని విమర్శించడం లేదని, కేవలం జట్టు ప్రయోజనాల దృష్ట్యా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నానని స్పష్టం చేశాడు. కోహ్లీ గొప్ప ఆటగాడని, కానీ టీ20 ఫార్మాట్‌కు తగ్గట్లు తన ఆటను మార్చుకోవాలని సూచించాడు. ఆ తర్వాత అవనీత్ కౌర్ హాట్ ఫొటోను లైక్ చేయడంపై కోహ్లీ ఇచ్చిన వివరణను గేలి చేశాడు.రాహుల్ వైద్య తీరుపై ఆర్‌సీబీ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విరాట్ కోహ్లీ ఎప్పుడు ఎలా? ఆడాలో బాగా తెలుసని, అతని జట్టు కోసమే నెమ్మదిగా ఆడుతున్నాడని కౌంటరిచ్చారు. ఈ క్రమంలో అతనిపై సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్‌కు దిగారు. పాటలు పాడేవాడు కూడా ఆట గురించి మాట్లాడు తున్నాడని సెటైర్లు పేల్చారు. రాహుల్ వైద్య కుటుంబ సభ్యులపై కూడా విమర్శలు గుప్పించారు. దాంతో తీవ్ర ఆగ్రహానికి గురైన రాహుల్ వైద్య..'కోహ్లీ కంటే అతని అభిమానులు పెద్ద జోకర్లు'అని స్టోరీగా పెట్టాడు. దాంతో మరోసారి ఆర్‌సీబీ, కోహ్లీ ఫ్యాన్స్ అతనిపై ట్రోలింగ్ మొదలుపెట్టారు.






# సిరాజ్‌కు రోహిత్ గిఫ్ట్..

2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. సొంతగడ్డ వాంఖడేలో మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో ఢీ కొట్టనుంది. ఆ నేపథ్యంలో ఇరుజట్ల ఆటగాళ్లు ప్రాక్టీస్ సెషన్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే ఈ కీలక పోరుకు ముందు ముంబయి స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ, గుజరాత్ పేసర్ మహ్మద్ సిరాజ్?కు ఓ సర్ ప్రైజ్ ఇచ్చాడు. బౌలర్ సిరాజ్‌కు రోహిత్ శర్మ డైమండ్ రింగ్ అందించాడు. గతేడాది భారత్ టీ20 వరల్డ్ కప్ ఛాంపియన్‌గా నిలిచిన జట్టులో సిరాజ్ కూడా సభ్యుడు. అయితే వరల్డ్ కప్ టైటిల్ సాధించిన సందర్భంగా ఆటగాళ్లకు బీసీసీఐ వజ్రపు ఉంగరాలు బహుకరించింది. ఈ ఉంగరాలను నమన్ అవార్డ్స్ ఈవెంట్?లో అందరికీ అందించింది. కానీ ఆ ఈవెంట్?కు సిరాజ్ హాజరు కాలేదు. దీంతో అది వాయిదా పడుతూ వచ్చింది.తాజాగా ముంబయి- గుజరాత్ మ్యాచ్?కు ముందు సిరాజ్ కు రోహిత్ శర్మ టీమ్‌ఇండియా కెప్టెన్ హోదాలో ఆ ఉంగరాన్ని అందించాడు. ఈ వీడియోను బీసీసీఐ అఫీషియల్ అకౌంట్‌లో షేర్ చేసింది. 'టీ20 వరల్డ్‌కప్‌లో సిరాజ్ అందించిన సేవలకు గాను కెప్టెన్ రోహిత్ నుంచి స్పెషల్ రింగ్ అందుకున్నాడు' అని రాసుకొచ్చింది. 18 క్యారెట్ల బంగారంతో డిజైన్ చేసిన ఈ ఉంగరంలో ప్లేయర్ పేరు, జెర్సీ నెంబర్ ఉంటాయి. కాగా, బర్బడోస్ వేదికగా 2024 జూన్ 30న జరిగిన ఫైనల్?లో సౌతాఫ్రికాపై టీమ్‌ఇండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో 17ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్ పొట్టి కప్ ఛాంపియన్?గా నిలిచింది. ఈ విజయానికి గుర్తుగా బీసీసీఐ జట్టులోని ఆటగాళ్లందరికీ ఈ ప్రత్యేకమైన ఉంగారాలు అందించింది.ప్రాక్టీస్ సెషన్‌లో ఇరుజట్ల ఆటగాళ్లు సరదాగా చిల్ అవుతున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆయా ఫ్రాంచైజీలు సోషల్ మీడియాలో షేర్ చేశాయి. కాగా, ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉందని తెలుస్తోంది. తాజాగా సన్‌రైజర్స్- ఢిల్లీ మ్యాచ్‌కు కూడా వర్షం కారణంగా రద్దైంది.

# ఈ సీజన్ మాకు కలిసి రాలేదు

**- హోమ్ గ్రౌండ్ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి**

**- పిచ్‌లను సరిగ్గా అంచనా వేయకపోయారు**

**- సన్‌రైజర్స్ హెడ్ కోచ్ డానియల్ వెటోరి**

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పోరాటం ముగిసింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో సోమవారం ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వడంతో ఆరెంజ్ ఆర్మీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా తప్పుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 133 పరుగులు చేసింది. తర్వాత వర్షం రావడంతో సన్‌రైజర్స్ బ్యాటింగ్ సాధ్యం కాలేదు. ఈ సీజన్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన ఆరెంజ్ ఆర్మీ కేవలం మూడింట్లో మాత్రమే గెలిచి ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది.ఈ మ్యాచ్ అనంతరం సన్‌రైజర్స్ హెడ్ కోచ్ డానియల్ వెటోరి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తమ జట్టు వైఫల్యానికి గల కారణాలను చెప్పాడు. ఈ సీజన్ తమకు కలిసి రాలేదన్నాడు. హోమ్ గ్రౌండ్ పరిస్థితులు భిన్నంగా ఉండటం, నిలకడగా రాణించకపోవడం, బౌలింగ్, ఫీల్డింగ్ వైఫల్యం.. పిచ్‌లను సరిగ్గా అంచనా వేయకపోవడం ఈ సీజన్‌లో తమ పతనాన్ని శాసించాయని వెటోరి తెలిపాడు. 'ఈ ఏడాది ఉప్పల్ గ్రౌండ్ పరిస్థితులు మేం ఊహించిన విధంగా లేవు. గతేడాది ఇక్కడ భారీ స్కోర్లు నమోదయ్యాయి. కానీ ఈ సారి పిచ్‌లు ఫాస్ట్ బౌలర్లకు సహకరించాయి. ఇది మా బ్యాటింగ్ శైలికి ప్రతికూలంగా మారింది. అదే సమయంలో స్పిన్నర్లకు సహకరించలేదు. కొత్త బంతిని కొట్టడం బ్యాటర్లకు ఇబ్బందిగా మారింది. సమష్టిగా రాణించడంలోనూ విఫలమయ్యాం. నిలకడైన ప్రదర్శన చేయలేకపోయాం.పిచ్ కండిషన్స్‌ను సరిగ్గా అంచనా వేయలేకపోయాం.



# కర్నాటక షూటింగ్ ముగించిన ఎన్టీఆర్

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు. కర్ణాటకలో మొన్నటి వరకు షూటింగ్ నిర్వహించారు. షూటింగ్ సెట్స్ నుంచి తాజాగా ఎన్టీఆర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ వద్ద ఎన్టీఆర్ స్టైలిష్ లుక్ లో కనిపించారు. చూస్తుంటే చాలా రగ్గడ్ లుక్ లో ఉన్నారు. కాస్త బక్కగా మారిపోయిన ఎన్టీఆర్.. గుబురు గడ్డంతో కొత్త లుక్ లోకి మారిపోయాడు. ఇందుకు సంబంధించిన పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి లుక్ లో గతంలో కనిపించాడు. మళ్లీ ఇప్పుడే కనిపిస్తున్నాడు. ఓ వైపు వార్-2 పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అది ఇంకా రిలీజ్ కాకముందే ప్రశాంత్ నీల్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. 2026 జూన్ 25న రిలీజ్ చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. త్వరలోనే విదేశాల్లో షూటింగ్ ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ నీల్ మూవీ అంటే కచ్చితంగా ఎలివేషన్లు ఉండాల్సిందే. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కు ఎలాంటి ఎలివేషన్లు ఉంటాయో చూడాలి. ఈ మూవీలో ఇంకా నటీ-నటు-లను తీసుకుంటూనే ఉన్నారు.

# క్యాథరిన్ థ్రెస్రాకు బంపర్ ఆఫర్




టాలీవుడ్‌లో అందం అభినయంతో ఆకట్టుకొనే గ్లామర్ హీరోయిన్ లో క్యాథరిన్ త్రెసా ఒకరు. 'చమ్మక్ చలో' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చి నానితో 'పైసా', అల్లు అర్జున్‌తో 'ఇద్దరు అమ్మాయిలతో', 'రుద్రమదేవి', 'సరైనోడు' వంటి చిత్రాల్లో నటించింది. వరుస విజయాలతో దూసుకెళ్లిన క్యాథరిన్ తెరపై కనిపించి చాలాకాలం అవుతుంది. అవకాశాలు తగ్గడంతో సైలెంట్ అయిపోయింది. సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. ఇక తాజాగా ఈ అమ్మడు బంపర్ ఆఫర్ కొట్టేసింది.మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో మంచి ఫ్యామిలీ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మే లాస్ట్ వీక్ లో ప్రారంభం కానుంది. పూజా కార్యక్రమాలు, ఓపెనింగ్ అయిపోయింది కాబట్టి నేరుగా సెట్స్ లోకి వెళ్ళిపోతారు. ఇక ముందు నుంచి వైరల్ అవుతున్నట్లు-గా మెయిన్ హీరోయిన్‌గా నయనతార ఒకే అయిన విషయం తెలిసిందే. ఇక రెండో కథానాయికగా క్యాథరిన్ త్రెస్సా ఓకే అయ్యిందట. సెకండ్ హీరోయిన్ అయినప్పటికి చిరుతో ఒకటి రెండు పాటలు ఉండడోతున్నయట. అయితే ఇక్కడ క్యాథరిన్ చిరుకి సంబందించి ఓ వార్త వైరల్ అవుతుంది.ఏంటీ- అంటే.. చిరంజీతో నటించే అవకాశం క్యాథరిన్ కు 2017లోనే వచ్చిందట. 'ఖైదీ నెంబర్ 150' కోసం వివి వినాయక్ తొలుత ఆమెనే అనుకున్నారట. కానీ సుష్మితతో వచ్చిన విబేధాల కారణంగా క్యాథరిన్‌ని తప్పించి కాజల్ అగర్వాల్‌ని తీసుకున్నారట. ఇక కట్ చేస్తే తొమ్మిది సంవత్సరాల తర్వాత క్యాథరిన్ తిరిగి ఆ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం.



# చిరు - అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్ళేది అప్పుడేనా?

అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను షురూ చేసిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఉగాది పండుగ రోజున పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజ పేరైన శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి తాజాగా ఒక అప్‌డేట్ వైరల్‌గా మారింది.ఈ సినిమా షూటింగ్‌ను మే 22 నుంచి ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ చిత్రం పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నారు.అలాగే అనిల్ రావిపూడి ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ హాఫ్ స్క్రిప్ట్‌ను వైజాగ్‌లో రాస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి సరసన నయనతార, క్యాథరీన్ త్రెసా నటించనున్నారని సమాచారం. అలాగే, సీనియర్ నటుడు వెంకటేష్ ఈ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుంది.



# తండ్రి కాబోతున్న వరుణ్ తేజ్

ప్రేమ పెళ్లి చేసుకున్ని మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి అందరికి షాక్ ఇచ్చారు. చాలా కాలంగా లవ్‌లో ఉన్నఈ జంట తమ బంధాన్ని సీక్రెట్ గా ఉంచారు. వరుణ్ తేజ్ - లావణ్య మధ్య ఏదో నడుస్తోందని మీడియా కోడై కూసింది. మెగా కాంపౌండ్‌లో లావణ్య త్రిపాఠి ఎక్కుగా కనిపిస్తుండటం.. మెగా -అల్లు కుటుంబాలలో ఏ శుభకార్యం జరిగినా పాల్గొనడంతో ఈ అనుమానాలకు తావిచ్చింది. ఇద్దరూ ఈ గాసిప్స్‌పై మౌనంగానే ఉన్నారు. కానీ మొత్తనికి తమ రిలేషన్‌పై మౌనం వీడిన వరుణ్ - లావణ్య పెద్దల అంగీకారంతో ఒకటయ్యారు. ఇక తాజాగా ఈ యంగ్ కపుల్స్ కు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ జంట త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా వరుణ్ తేజ్, లావణ్య అఫీషియల్ గా ప్రకటించేసారు. ఒక బ్యూటిఫుల్ పిక్ ని షేర్ చేసుకొని తాము అతి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నట్టుగా రివీల్ చేశారు. వరుణ్ కూడా 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను' అని క్యాప్షన్ పెట్టేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా సినీ ప్రముఖులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మొత్తనికి వరుణ్ తండ్రి కాబోతున్నాడు. మెగా ఫ్యామిలి లోకి మరో వారసుడు రాబోతున్నారు. మొన్నటి వరకు వైరల్ అవుతున్న ఈ వార్త కన్ఫర్మ్ అయ్యింది.

# ఎటకేలకు క్షమాపణలు చెప్పేసిన సోనూ నిగమ్

కొన్ని రోజులుగా సింగర్ సోనూనిగమ్ పేరు వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన కర్ణాటక ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. బెంగళూరులో జరిగిన కాన్సర్ట్‌లో ఆయన చేసిన కామెంట్స్‌పై 'కర్ణాటక రక్షణ వేదిక' బెంగళూరు సిటీ యూనిట్ అధ్యక్షుడు ధర్మరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా ఈ మొత్తం వ్యవహారంపై సోనూనిగమ్ క్షమాపణలు చెప్పారు. మొదట తన కామెంట్స్‌పై పూర్తి వివరణ ఇచ్చిన ఆయన.. తాజాగా మరో పోస్ట్‌లో కన్నడ ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. సారీ కర్ణాటక.. నాకున్న అహం కంటే మీపై ఉన్న ప్రేమే ఎక్కువ అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక ఈ వ్యవహారంపై వారంలోగా ఇన్వెస్టిగేషన్‌కు హాజరుకావాలంటూ బెంగళూరు పోలీసులు గాయకుడికి నోటీ-సులు జారీ చేశారు. మరోవైపు, సోనూపై 'కర్ణాటక ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్' బ్యాన్ విధించినట్టు- సమాచారం. ఏప్రిల్ 26న సోనూనిగమ్ బెంగళూరులో ఓ కాన్సర్ట్ నిర్వహించారు. ఆ వేదికపై ఆయన పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో, సహనం కోల్పోయిన సోనూ పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. భాషపై తనకు కూడా అభిమానం ఉందన్నారు. కన్నడ భాషను తాను గౌరవిస్తానని చెప్పిన ఆయన.. ఆ అభిమాని తనను బెదిరించినట్లు- మాట్లాడటం నొప్పించిందన్నారు. పహల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటుగా స్పందించారు.



# అనసూయకు ఫ్యామిలీ సపోర్ట్



అనసూయ భరద్వాజ్.. ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. బుల్లి తేరపై జబర్దస్త్ షో ద్వారా యాంకర్‌గా ఎంట్రీ- ఇచ్చి సెన్సేషన్ క్రియేట్ చేసింది. తన అందం, అభినయంతో చెరగని ముద్ర వేసుకుని, తనకంటూ స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ఈ ఇమేజ్ కాస్త తనకు వరుస సినిమా అవకాశాలు కూడా తెచ్చి పెట్టింది. ఇప్పటి వరకు 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప', 'ఖిలాడీ' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. చివరిగా పుష్ప 2, రాజాకార్ వంటి చిత్రాల్లో నటించింది. నెక్స్ట్ పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు : పార్ట్ 1' చిత్రంతో అలరించబోతోంది. అలాగే వీటితో పాటు-గా 'ఫ్లాష్ బ్యాక్', 'వోల్ఫ్' అనే చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. ఇక మూవీస్ విషయం పక్కన పెడితే వ్యక్తి గతంగా అనసూయ చాలా స్ట్రాంగ్ అని చెప్పాలి. ఆమె వస్త్రధారణ పై ఎన్నో ట్రోల్స్ వస్తున్న ఎదుర్కొంటూ వారికి తగిన సమాధానం ఇస్తూ ఉంటుంది. అయితే తాజాగా ఈ అమ్మడు కెరీర్ విషయంలో తన ఫ్యామిలీ సపోర్ట్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది..ఇలాంటి బట్టలు వేసుకుంటే ఇంట్లో వారు ఆమెను ఏం అనడం లేదా? అని కొన్ని ప్రశ్నలు సోషల్ మీడియా వినిపిస్తున్నాయి వాటి మీద మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించగా.. అనసూయ మాట్లాడుతూ.. 'ఇంట్లో భార్యగా, కోడలిగా, తల్లిగా, ఒక మహిళగా నా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఉన్నాను. అందుకే నా కుటుంబం మొత్తం నా వృత్తికి ఎంతో సహకరిస్తారు. నా భర్త సుశాంక్ భరద్వాజ్ తో తెరపై 15 ఏళ్ల వరకు నా కెరీయర్ ఉంటుందని ముందే పర్మిషన్ తీసుకున్నా. అనుమతి తీసుకున్న తర్వాతే టెలివిజన్ రంగంలో అడుగు పెట్టాను. ఇక డ్రెస్సింగ్ విషయంలో నేను నా ఫ్యామిలీ

